ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888


పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -298 | పేజీలు - 8 వెల - 03/- | గురువారం12 ఫిబ్రవరి 2026

## మరో 15 ఏళ్లు ఇలాగే

# కొనసాగాలి



### 24 అజెండా అంశాలకు కేబినేట్ ఆమోదం

- నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు అనుమతి
- గాజువాక పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ
- కూటమి బలం మరింత పెరిగింది
- ఎక్కడా విభేదాలు ఏర్పడలేదు
- ఈ ఐక్యత కింది వరకూ కొనసాగాలి
- గుజరాత్‌లో 5 దఫాలుగా ఒకే ప్రభుత్వం
- అదే స్ఫూర్తితో ఇక్కడా గెలవాలి: సీఎం
- అర్థవంతంగా మాట్లాడాలని సూచన
- మన మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు
- అందరూ అప్రమత్తంగా ఉండాలి: పవన్



అమరావతి, **ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై.. 24 అజెండా అంశాలపై చర్చించి ఆమోదం తెలిపింది. నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం లభించింది. భూముల బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో ఆరు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పరచుకున్న ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకు పొడిగించేందుకు క్యాబినెట్ ఆమోదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కీసరపల్లి గ్రామంలోని సర్వే నం.29/8లోని 3.84 ఎకరాలమిగతా 2లో...

## అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా

# ప్రగతి పయనం

### ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం

- స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం
- 19 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగాం
- 2019 తర్వాత వ్యవస్థాగత పాలనా వైఫల్యాలు
- విద్యుత్, సాగునీటి పారుదల రంగాల్లో తిరోగమనం
- వ్యవస్థల నిర్వీర్యంతో కుంటుపడిన అభివృద్ధి రంగం



అమరావతి, **ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఎన్నో కీలక మార్పులు, పరిణామాలను చవిచూసిందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. పరిమిత వనరులు ఉన్నప్పటికీ దీర్ఘకాలిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. 2019లో జరిగిన ప్రభుత్వ మార్పు రాష్ట్ర పురోగతికి విఘాతం కలిగించిందన్నారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా బుధవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. ప్రజా సంక్షేమం అనే కోణంలోనే.. ప్రభుత్వం ప్రతీ నిర్ణయాన్ని తీసుకుంటోందని తెలిపారు. ఏడాదికి రూ.33వేల కోట్లతో సూపర్ సిక్స్ సహా ఇతర డీబీటీ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. 63.12 లక్షలమిగతా 2లో...

## మోదీ కళ్లలో భయం!

### అమెరికాకు ప్రధాని మోదీ పూర్తిగా లొంగిపోయారు

- డాటా, ఇంధన భద్రత, రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టారు
- అమెరికా ఒత్తిడికి ఉక్కిరిబిక్కిరై భరతమాతను అమ్మేశారు: రాహుల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11):-** ప్రధాని మోదీ అమెరికాకు పూర్తి లొంగిపోయారని లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత-అమెరికా వర్తక ఒప్పందం ద్వారా 140 కోట్ల భారతీయ ప్రజల భవిష్యత్తును ఆయన తాకట్టు పెట్టారని విమర్శించారు. డాటా, మిగతా 2లో...

# వైసిపి వాకౌట్

### గవర్నర్ ప్రసంగం అడ్డుకునే యత్నం

### సబలో నినాదాలు చేస్తూ వైసిపి వాకౌట్

అమరావతి హైదరాబాద్ **ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు బుధవారం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం అయ్యాయి. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ.. సభ నుంచి వాకౌట్ చేశారు. లడ్డు కల్తీ ఆరోపణలు, నిరుద్యోగ భృతి అంశం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వంటి విషయాలపై ప్రభుత్వం వైఖరికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. సభలో స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టి వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. వైసీపీ సభ్యుల నినాదాలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సభలో కొంతసేపు గందరగోళం నెలకొంది. కొందరు సభ్యులు స్పీకర్ చైర్ వైపు పేపర్లు మిగతా 2లో...





## అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు

- పోలీసుల కస్టడీ పిటిషన్‌ను కొట్టివేసిన గుంటూరు కోర్టు
- సీఐ విధులకు ఆటంకం కలిగించారనే కేసులో ఊరట
- రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యే అవకాశం



## నేడు జాతీయ

# సార్వత్రిక సమ్మె



- పాల్గొంటున్న కార్మిక, కర్షక, సాధారణ ప్రజానీకం
- కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కన్నెర్ర
- దేశవ్యాప్తంగా సిద్ధమైన జాతీయ కార్మిక సంఘాలు
- మద్దతు తెలిపిన వామపక్షాలు, కాంగ్రెస్
- సమ్మె విచ్ఛిన్నానికి బీజేపీపాలిత రాష్ట్రాల్లో కుట్రలు

హైదరాబాద్ **ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సర్వం సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని పది జాతీయ కార్మిక సంఘాలు, 500కు పైగా ఇతర సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చా,మిగతా 2లో...

# సర్వం ఏఐ..

- ప్రపంచ దేశాలకు పోటీగా భారత్ స్వదేశీ ఏఐ
- దేశాల మధ్య శక్తి పోరాటంగా మారిన ఏఐ
- డిజిటల్ ప్రపంచంపై ఆధిపత్యం కోసం పోటీ
- 'సర్వం ఏఐ'ని రూపొందిస్తున్న భారత్




హైదరాబాద్ **ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** కృత్రిమ మేధస్సు (ఏఐ) ఇప్పుడు కేవలం టెక్నాలజీ మాత్రమే కాదు... ఇది దేశాల మధ్య శక్తి పోరాటంగా మారింది. ఎవరు అత్యాధునిక ఏఐ వ్యవస్థలను తయారు చేస్తారు? ఎవరి నియంత్రణలో భవిష్యత్ డిజిటల్ ప్రపంచం ఉంటుంది? అన్న ప్రశ్నల చుట్టూ ప్రపంచ శక్తులు పోటీ పడుతున్నాయి. అమెరికా, చైనా, యూరప్, భారత్... ఈ నాలుగు శక్తులు నాలుగు విధానాలతో ముందుకు సాగుతున్నాయి. తాజాగా 'సర్వం ఏఐ' (ఖీతీఝుఎాూ×) మోడల్ తో భారత్ కూడా మిగతా 2లో...



## పురపోరులో

# కాంగ్రెస్‌కే పట్టం

### రెండో స్థానంలో బీఆర్ఎస్ : ఎగ్జిట్ పోల్స్ సర్వేల్లో వెల్లడి

హైదరాబాద్ **ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్రంలోని116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్ల లో జరిగిన ఎన్నికల్లో పట్టణ ఓటర్లు కాంగ్రెస్‌కే పట్టం కట్టారని పీపుల్స్ పల్స్ ఎగ్జిట్‌పోల్ సర్వే తేల్చింది. అధికార పార్టీ దాదాపు 70 శాతం మున్సిపాల్టీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకోనున్నట్టు తెలిపింది. మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబూబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జోరు కొనసాగుతుందని పేర్కొందిమిగతా 2లో...

# అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా ప్రగతి పయనం

(మొదటి పేజి తరువాయి)

మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రయోజనం చేకూరుతోంద న్నారు. 66 లక్షలకు పైగా విద్యార్థులకు తల్లికి వందనం ద్వారా ఆర్థిక సాయం అందుతోందని గవర్నర్ వెల్లడించారు. 2019 తర్వాత వ్యవస్థాగత పాలనా వైఫల్యాలు తలెత్తాయి. రాష్ట్ర అభివృద్ధి స్తంభించింది. ఆర్థిక ఒత్తిడి తీవ్రమైంది. వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. మౌలిక సదుపాయాలు, విద్యుత్, సాగు నీటి పారుదల రంగాలు తీవ్ర తిరోగమనం చవిచూశాయి. గత చేదు అనుభవాలతో విసిగి వేశారిన ప్రజలు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. గత 19 నెలలుగా మా ప్రభుత్వం పునరుద్ధరణ దశ నుంచి ప్రగతి పథం వైపు పయనిస్తోంది. సూపర్-6, ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అభివృద్ధి కార్యకలాపాలను పునఃప్రారంభించడంపై ప్రధానంగా దృష్టి పెట్టాం. విధానాలు, వ్యవస్థలు, వ్యయ ప్రాధాన్యాలలో కీలక సవరణలు చేశాం. 7 శ్వేతపత్రాల విడుదల ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేశాం. సంక్షేమాన్ని అభివృద్ధితో సమతుల్యం చేయడానికి పది సూత్రాలు రూపొందించాం. సంపదను సృష్టించే ప్రగతి చక్రాన్ని నిర్మించడమే దీని లక్ష్యం. స్వర్ణాంధ్ర విజన్ ఒక స్పష్టమైన ఆర్థిక మార్గాన్ని నిర్దేశిరచిందని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుతోందని గవర్నర్ తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల చొప్పున 46.86 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుతోందన్నారు. దీపం 2.0 పథకం ద్వారా 1.08 కోట్ల మంది పేద కుటుంబాలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో పాటు 5,757 మంది కానిస్టేబుళ్ల రిక్రూట్మెంట్ కూడా ప్రభుత్వం పూర్తి చేసిందని వివరించారు. మత్స్యకార సేవలో పథకం ద్వారా 1.2 లక్షల మందికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు. లక్ష మందికి పైగా హ్యాండ్లూమ్, పవర్లూమ్లపై ఆధారపడిన చేనేత కుటుంబాలకు 200, 500 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ అందిస్తోందని గవర్నర్ చెప్పారు. విభజన సమస్యలతో పాటు వారసత్వంగా వచ్చిన ఆర్థిక నష్టాలతో ప్రభుత్వం పాలన ప్రారంభించిందని అబ్దుల్ నజీర్ చెప్పుకొచ్చారు. విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గత పాలకులు ధ్వంసం చేశారన్నారు. వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో అభివృద్ధి ఆగిపోయిందని.. ఆర్థికపరమైన
ఇబ్బందులు పెరిగాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా గత పాలకులు పాలించారని.. 22ఏ అధికరణను దుర్వినియోగం చేశారన్నారు. మౌలిక వసతులైన విద్యుత్, సాగునీరు, రహదారులు లాంటి రంగాల్లో అభివృద్ధి కుంటుపడిందని గవర్నర్ తెలిపారు. 2024లో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసే బాధ్యతను ప్రజలు కూటమికి అప్పజెప్పారని.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ప్రభుత్వ పాలన అద్భుతంగా సాగుతోందని వెల్లడించారు. 19 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని పునర్నిర్మించి గాడిలో పెట్టిందన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ సహా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రీస్టార్ట్ అయ్యాయని తెలిపారు. తొలి 9 నెలల కాలంలో దిద్దుబాటు చర్యలు, పాలసీలు, వ్యవస్థల పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసి పారదర్శకమైన పాలనను కూటమి ప్రభుత్వం చేపడుతోందని వివరించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో పాలన సాగిస్తోందన్నారు. పది సూత్రాలను నిర్దేశిరచుకుని.. ప్రజలకు సుపరిపాలన అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకంగా చేసుకుని ప్రభుత్వ పాలన సాగుతోందని అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. జీరో పావర్టీ లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని గవర్నర్ వెల్లడించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ప్రతీ కుటుంబానికి అవసరమైన ప్రయోజనాలను అందిస్తున్నామన్నారు. త్వరలో ఫ్యామిలీ కార్డును అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. పీ4 ద్వారా పేద, ధనిక వర్గాల మధ్య తారతమ్యాలను తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎవరూ ఆకలితో ఉండకూడదనే సూత్రంతో 113 నియోజకవర్గాల్లో 205 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని చెప్పారు. త్వరలో మిగిలిన నియోజకవర్గాల్లోనూ గ్రామీణ అన్నా క్యాంటీన్లను ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని గవర్నర్ నజీర్ వెల్లడించారు. అందరికీ ఇల్లు.. అనే లక్ష్యంతో గృహ నిర్మాణ పథకాన్ని ప్రభుత్వం చేపడుతోందన్నారు గవర్నర్. ఎస్సీ వర్గీకరణ ద్వారా అన్ని వర్గాలకూ న్యాయం జరిగేలా చేసిందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం.. వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా బీసీ వర్గాలను బలోపేతం చేసేందుకు కార్యాచరణ చేపట్టిందన్నారు. మైనారిటీలకు భద్రత, వారికి అభివృద్ధిలో భాగస్వామ్యం, విద్య, ఆర్థిక సహకారంతో మేలు చేకూరుస్తోందని తెలిపారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ స్పష్టం చేశారు.రాష్ట్రం ఐటీ, క్వాంటమ్ కంప్యూటింగ్ లాంటి రంగాల్లో దూసుకెళ్తోందని గవర్నర్ పేర్కొన్నారు. ప్రముఖ పరిశ్రమల భాగస్వామ్యంతో రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు వస్తోందన్నారు. అంతర్జాతీయ సంస్థలు.. ఏపీని పెట్టుబడులు, నాలెడ్జ్ ఎకానమీకి గమ్యస్థానంగా ఎంచుకున్నాయని తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకోవటం ద్వారా యువతకు భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేలా ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోందని గవర్నర్ వివరించారు. ప్రజలకు వైద్య ఖర్చులు తగ్గించేలా.. సంజీవని కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్య భద్రతను బలోపేతం చేస్తోందన్నారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలో ప్రజలందరికీ ఉచిత ఆరోగ్య బీమా కల్పించేందుకు కృషి చేస్తోందని గవర్నర్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తికి రూ.2.5 లక్షల వరకూ సమగ్ర ఆరోగ్య బీమా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అందుబాటులోకి తెస్తోందన్నారు. 1.43 కోట్ల పేద కుటుంబాలకు రూ.25 లక్షల వరకు నగదురహిత వైద్యం అందుబాటులోకి తీసుకువస్తోందని అన్నారు. క్యాన్సర్ సహా ఇతర ఖరీదైన చికిత్సలకు ఎలాంటి పరిమితి లేకుండా ప్రభుత్వం ఈ బృహత్ పథకాన్ని
చేపడుతోందని చెప్పారు గవర్నర్. వృద్ధుల సంఖ్య పెరగడం వివిధ దేశాలకు సవాల్గా మారిందని.. దీనిపై సరైన విధానాన్ని రూపొందించాలని సభను కోరుతున్నట్లు గవర్నర్ తెలిపారు. అక్రమ మద్యం తయారీ నుంచి విముక్తి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని.. గంజాయి నిర్మూలనలో పురోగతి సాధించిందన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించి మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. 'వీబీ జీ రామ్ జీ' పథకం ద్వారా ఉపాధి రోజులను 100 నుంచి 125 రోజులకు పెంచారన్నారు. అభివృద్ధి వ్యూహంలో మహిళలే కేంద్ర బిందువులని.. ఆర్థిక భాగస్వాములు, స్వయం పేరుతో డ్వాక్రా మహిళలు రూపొందించిన ఉత్పత్తులకు బ్రాండింగ్ చేస్తోందన్నారు. ఏడాదికి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని.. వచ్చే ఏడాది 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చాలనే లక్ష్యాన్ని నిర్దేశిరచుకుందని తెలిపారు. అంగన్ వాడీలను బలోపేతం చేసి.. గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి ద్వారా మహిళలకు న్యాయ సహకారం కూడా అందిస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.

# మరో 15 ఏళ్లు ఇలాగే కొనసాగాలి

(మొదటి పేజి తరువాయి)

భూమిని కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం' కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. నంద్యాల జిల్లాలో 1500 ఎకరాల భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం కేటాయించనున్నారు. ఎకరాకు ఏటా రూ.31,000 లీజ్ చెల్లించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇకపోతే అసెంబ్లీకి సంబంధించిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పాలనలో క్రమశిక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధిపై సీఎం స్పష్టమైన దిశానిర్దేశర చేశారు. కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రుల పనితీరు, ప్రవర్తనపై ఆయన స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. మంత్రులందరూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తప్పనిసరిగా అసెంబ్లీలో ఉండాలని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత తమ పేషీల్లో ఉండి ఎమ్మెల్యేల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అసెంబ్లీలో 'ఆవు కథలు' చెప్పవద్దని, సమాధానాలు క్లుప్తంగా, అర్థమయ్యేలా ఉండాలని మంత్రులకు చెప్పారు. మాట్లాడే ప్రతి మాట బాధ్యతగా ఉండాలని హెచ్చరించారు.

## సబలో నినాదాలు చేస్తూ వైసిపి వాకౌట్

(మొదటి పేజి తరువాయి)

విసిరి నిరసన వ్యక్తం చేశారు. సభలో క్రమశిక్షణ పాటించాలంటూ స్పీకర్ సూచించినప్పటికీ.. వైసీపీ సభ్యులు ఆందోళన కొనసాగించారు. అనంతరం సభను బహిష్కరిస్తూ వాకౌట్ చేశారు. ఈ సంఘటనతో అసెంబ్లీ సమావేశాలు రాజకీయంగా మరింత వేడెక్కాయి. ప్రభుత్వ-ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరింత ముదురే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మోదీ కళ్లలో భయం!

(మొదటి పేజి తరువాయి)

ఇంధన భద్రత, రైతుల ప్రయోజనాల విషయంలో అమెరికాకు మోదీ సర్కారు దాసోహమైందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఎప్స్టిన్ ఫైల్స్లో ఉన్న అంశాలకు మోదీ భయపడుతున్నారని అన్నారు. భరతమాతను అమెరికాకు అమ్మేశారు. ఇందుకు సిగ్గు అనిపించడం లేదా? అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'అమెరికాకు లొంగిపోవడం మీకు సిగ్గుగా అనిపించడం లేదా?' అని నిలదీశారు. బుధవారం లోక్సభలో అధికారపక్ష సభ్యుల తీవ్ర అభ్యంతరాల నడుమ, స్పీకర్ స్థానంలో ఉన్న బీజేపీ ఎంపీ జగదాంబికాపాల్ అడ్డంకుల మధ్య రాహుల్ ప్రసంగిస్తూ ప్రధానిపై నిప్పులు చెరిగారు. బీజేపీ ఆర్థిక ప్రయోజనాలు అందిస్తున్న వారిపై అమెరికాలో కేసు ఉందని, వారిని కాపాడేందుకే ఆ దేశానికి మోదీ లొంగిపోయారని రాహుల్ గాంధీ ఆరోపించారు. సాధారణ పరిస్థితుల్లో దేశాన్ని మోదీ అమ్మబోరని తనకు తెలుసునని, అయితే వారు ఆయన్ను ఒత్తిడిలోకి నెట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారని, అందుకే ఆయన దేశాన్ని అమ్మేశారని విమర్శించారు. ప్రత్యర్థి గొంతు పట్టుకుంటే బాధితుడి కళ్లలో భయం ఎలా ఉంటుందో మార్షల్ ఆర్ట్స్ తెలిసిన వ్యక్తిగా తనకు తెలుసునని.. తనకు ప్రధాని కళ్లలో ఆ భయం కనబడుతోందని చెప్పారు. 140 కోట్ల మంది ప్రజల అత్యంత ముఖ్యమైన డాటా అమెరికాకు ఉచితంగా వెళుతోందని, సోర్స్ కోడ్ను వెల్లడించరని, వారికి 20 ఏళ్ల ట్యాక్స్ హాలిడే అందుకే ఇచ్చారని ఆరోపించారు. వ్యవసాయ యాంత్రీకరణతో చక్కగా సాగు పనులు చేసుకుంటున్న రైతులు, అమెరికా వ్యవసాయ విధానం దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మన టెక్స్టైల్స్ తుడిచిపెట్టుకుపోయాయని, జీరో శాతం టారిఫ్ ఉన్న బంగ్లాదేశ్ మన వస్త్ర పరిశ్రమను కుప్పకూలుస్తోందన్నారు. మన ఇంధన భద్రతను కూడా అమెరికాకు తాకట్టుపెట్టారని, మనం ఏ ఇతర దేశం నుంచీ చమురును కొనుగోలు చేయలేమని చెప్పారు. ఏ భారతీయ ప్రధానీ ఇలా చేయరని, అందులో ఎలాంటి హేతుబద్ధతా లేదని చెప్పారు. అమెరికా తన డాలర్ను కాపాడుకోవాలనుకుంటోందని, అందు కు మనం సహకరిస్తున్నామని చెప్పారు. పారిశ్రామిక వేత్త అనిల్ అంబానీ పేరు ఎప్స్టిన్ ఫైల్స్లో ఉందని, ఆయన్ను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. అనిల్ అంబానీని ఎప్స్టిన్కు కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి పరిచయం చేశారని ఆరోపించారు. ఆదానీపై ఉన్న కేసులకు సంబంధించి అమెరికాలో సమన్లు జారీ అయ్యాయని గత 18 నెలలుగా భారత ప్రభుత్వం స్పందించడం లేదని చెప్పారు.

# నేడు జాతీయ సార్వత్రిక సమ్మె

(మొదటి పేజి తరువాయి)

వ్యవసాయ కార్మిక సంఘాలు ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. దీనికి సీపీఐ(ఎం), సీపీఐ వంటి వామపక్షపార్టీలు, కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షపార్టీలు కూడా మద్దతు ప్రకటించాయి. దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది ప్రజానీకం ఈ సమ్మెలో పాల్గొంటున్నట్టు అంచనా. వీరిలో ప్రభుత్వ, ప్రయివేటు రంగాల కార్మికులు, గ్రామీణ ప్రాంత వ్యవసాయ కార్మికులు, రైతులు, ఇతర చేతివృత్తుల శ్రామికులు భాగస్వాములవుతున్నారు.

ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి రానున్న నాలుగు లేబర్ కోడ్లు కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని కార్మిక సంఘాలు విశ్లేషణాత్మకంగా కార్మి కులకు వివరించాయి. సమ్మె సన్నాహకాల్లో భాగంగా బుక్లెట్లు, కరపత్రాలు, గ్రూప్ మీటింగ్లు, గేట్ మీటింగ్లు నిర్వహించారు. దేశంలోని పలు ప్రాంతాల్లోని పనిప్రదేశాలు, పారిశ్రామిక వాడలు, గ్రామీణ ప్రాంతాల్లో విభిన్న కళారూపాల్లో సమ్మె ప్రాధాన్యతను వివరిస్తూ కళా ప్రదర్శనలు నిర్వహించారు.

### కార్మికుల ఉనికికే ప్రమాదం

గురువారం జరుగుతున్న జాతీయ సార్వత్రిక కార్మిక సమ్మెకు అత్యధిక ప్రాధాన్యత ఉంది. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మికుల ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. దీనితో పాటు రైతాంగాన్ని దెబ్బతీసే విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లు, వీబీజీ రాంజీ చట్టం అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. నాలుగు లేబర్ కోడ్లు అమలైతే కార్మికులు యాజమాన్యాలకు కట్టు బానిసలుగా మారక తప్పదు. 16,17 శతాబ్దంలో కార్మికులకు ఎలాంటి చట్టాలు లేవు. బానిసలుగా పని చేశారు. లేబర్కోడ్లు అమల్లోకి వస్తే మోదీ ప్రభుత్వం తిరిగి అవే రోజుల్లోకి కార్మికుల బతుకుల్ని నెట్టేసే ప్రయత్నం చేస్తున్నదని జాతీయ కార్మిక సంఘాలు గొంతెత్తి ఘోషిస్తున్నాయి. ఇలాంటి తిరోగమన చర్యలను అంగీకరించేందుకు కార్మిక వర్గం సిద్ధంగా లేదని దేశ ప్రజానీయం స్పష్టంగా చెప్పదలుచుకుంది. దానిలో భాగంగానే ఈ సమ్మె జరుగుతున్నది.

### సమ్మె నిర్వీర్యానికి కుట్రలు

బీఎంఎస్, బీజేపీ, సంఘ్పరివార్ శక్తులు లేబర్ కోడ్లకు అనుకూలంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. వీటివల్ల కార్మికవర్గానికి పెద్ద ఎత్తున ప్రయోజనాలు చేకూరుతాయని చెప్తున్నారు. ఈ కట్టుకథలకు దేశవ్యాప్తంగా ప్రధాన మీడియా వత్తాసు పలుకుతున్నది. తప్పుడు రాతలతో కార్మిక వర్గాన్ని భ్రమల్లో ముంచే ప్రయత్నం చేస్తున్నారు. కార్మికుల శ్రేయస్సు కోసం పని చేయాల్సిన కార్మికశాఖ సహా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు కార్మికులు సమ్మెలో పాల్గొన వద్దని పరోక్షంగా చెప్తున్నారు. సింగరేణి యాజమాన్యం ఏకంగా ప్రెస్మీట్లు పెట్టి కార్మికులు సమ్మెలో పాల్గొంటే ఉత్పత్తి ఆగిపోతుందనీ, కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుందని బెదిరిస్తున్నది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల కోడ్ 13వ తేదీ వరకు అమల్లో ఉన్నందున్న, దాన్ని సాకుగా తీసుకుని పోలీసు యంత్రాంగం, యాజమాన్యాలు సమ్మెపై ఆంక్షలు విధిస్తున్నాయి.

### సేవా రంగంపై తీవ్రప్రభావం

సమ్మె కారణంగా బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, పోస్టల్, బొగ్గు గనులు, కర్మాగారాలు, రవాణా సేవలు, ప్రభుత్వ రంగ సంస్థలు స్తంభించనున్నాయి. పాఠశాలలు, కళాశాలలు, ప్రయివేట్ కార్యాలయాలు మూతపడనున్నాయి. సమ్మె ప్రభావంతో ఎక్కడి లారీలు అక్కడే నిలిచిపోనున్నాయి. బస్సులు, టాక్సీలు, క్యాబ్ సేవలు నిలిచిపోయే అవకాశం ఉంది. రైల్వే కార్మికులు, ఉద్యోగులు కూడా సమ్మెలో భాగస్వాములు అవుతున్నారు.

# పురపోరులో కాంగ్రెస్కే పట్టం

(మొదటి పేజి తరువాయి)

. కరీంనగర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను బీజేపీ దక్కించుకునే అవకాశం ఉందని అంచనా వేసింది.ఫలితంగా ఆ పార్టీ రాబోయే అసెంబ్లీ ఎన్నికల వరకు రాష్ట్రంలో తన బలాన్ని మరింతగా పెంచుకునే అవకాశం ఉందని తెలిపింది. ఎగ్జిట్ పోల్ అంచనా ప్రకారం 68 నుచి 76 మున్సిపాల్టీలు కాంగ్రెస్, 29 నుంచి 36 మున్సిపాల్టీలను బీఆర్ఎస్, మూడు నుంచి ఐదు మున్సిపాల్టీల వరకు బీజేపీ గెలిచే అవకాశముందని తెలిపింది. 0 నుంచి 1 వరకు ఎంఐఎం గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. 8 నుంచి 14 మున్సిపాల్టీల్లో రెండు పార్టీల మధ్య కొద్దితేడాతో ఫలితాలు మారే అవకాశం ఉందని వెల్లడించింది.మొత్తం 116 మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ కు 36 శాతం, బీఆర్ఎస్కు 29.7 శాతం, బీజేపీకి 19.3 శాతం, ఎంఐఎంకు 2 శాతం ఓట్లు వచ్చే అవ కాశాలు ఉన్నాయని పేర్కొంది. వార్డుల వారీగా చూస్తే.. కాంగ్రెస్ పార్టీ 1210 నుంచి 1290 వార్డుల్లో, బీఆర్ఎస్ 860 నుంచి 930, బీజేపీ 250 నుంచి 270, ఎంఐఎం 35 నుంచి 44, సీపీఐ 12 నుంచి 17, సీపీఎం 10 నుంచి 14, ఇతరులు 90 నుంచి 110 వార్డులు గెలుచుకునే అవకాశముందని సర్వే తెలిపింది. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఎంఐఎం కింగ్ మేకర్ కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఒక్క మున్సిపల్ కార్పొరేషన్ కూడా గెలిచే అవకాశాలు లేవని తేల్చింది. అయితే వార్డుల వారీగా చూస్తే ఆ పార్టీ రెండో స్థానంలో నిలవనుందని పేర్కొంది.

బీకాన్ సంస్థ సర్వే ప్రకారం కాంగ్రెస్ పార్టీ 80-85 మున్సిపాల్టీలను గెలవబోతోందని అంచనా వేసింది. ఇక బీఆర్ఎస్ 8-10, బీజేపీ 4-6 మున్సిపాలిటీలను కైవసం చేసుకోబోతోందని, 21 మున్సిపాల్టీల్లో హంగ్ లేదా ఇతరులు కైవసం చేసుకోబోతున్నట్టు తేల్చింది.

ఆపరేషన్ చాణక్య సర్వే ప్రకారం మొత్తం మున్సిపల్ వార్డుల్లో కాంగ్రెస్ 1400-1449 (48.0 శాతం) బీఆర్ఎస్ 745 -793 (26.06 శాతం), బీజేపీ 358-399 (13.04శాతం), ఎంఐఎం 150 -187(6.03 శాతం), జనసేన 30-35 (1.02 శాతం) ఇతరులు 80-119(4శాతం) కైవసం చేసుకోబోతున్నట్లు తేల్చింది.

# అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు

ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):

మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుకు గుంటూరు కోర్టులో ఊరట లభించింది. సీఐ విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలతో నమోదైన కేసులో ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. అదే సమయంలో, ఆయన్ను కస్టడీకి అప్పగించాలని కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ను కోర్టు తోసిపుచ్చింది.గత ఏడాది నవంబర్ 12న ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గుంటూరులో నిర్వహించిన ర్యాలీ సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న సీఐని అడ్డుకున్నారని అంబటి రాంబాబుపై కేసు నమోదైంది. ఈ కేసులో ఆయనపై పీటీ వారెంట్ జారీ కావడంతో, పట్టాభిపురం పోలీసులు మూడు రోజుల క్రితం ఆయన్ను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు.ఈ కేసుకు సంబంధించి విచారణ జరిపిన గుంటూరు కోర్టు, తాజాగా అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న ఆయన, కోర్టు ఉత్తర్వులతో రేపు విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

# సర్వం ఏఐ..

(మొదటి పేజి తరువాయి)

ఈ పోటీలో తనదైన పంథాను ఎంచుకుంది.

భారత్ ఇప్పుడే పూర్తి స్థాయి ఏఐ శక్తిగా ఎదగకపోయినా, వేగంగా ముందుకు సాగుతోంది. స్టాన్ఫర్డ్ గ్లోబల్ ఏఐ వైబ్రెన్సీ ర్యాంకింగ్స్ ప్రకారం అమెరికా, చైనా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. ఏఐని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, భారతీయ భాషలకు ప్రాధాన్యతనివ్వడం, సామాజిక సమస్యలకు పరిష్కారాలు, 22 షెడ్యూల్ భాషలకు మద్దతు, విదేశీ ఏఐపై ఆధారపడడాన్ని తగ్గించడం, దేశీయ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, 'బుల్ బుల్ వీ3' వంటి భాషా మోడళ్లను అభివృద్ధి పరచడం వంటి లక్ష్యాలతో భారత్ ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలోనే 'సర్వం ఏఐ' ప్రారంభమయింది. భారతీయ అవసరాలకు పూర్తిగా సరిపోయే ఏఐగా ఇది రూపొందుతోంది.

# ఓటేసిన పలువురు ప్రముఖులు

## కొడంగ్లో ఓటేసిన సిఎం రేవంత్ ,మధిరల ఓటేసిన భట్టి విక్రమార్క

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):





మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీల్లో ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగిం చుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కొడంగల్ లో ఓటు వేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన హైదరాబాద్కు తిరిగి బయల్దేరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిరలో ఓటేశారు. నిజామాబాద్ పట్టణంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కరీంనగర్ పట్టణంలో ఓటేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకోవాలని బండి సంజయ్ కోరారు. మంచిర్యాలలోని హైటెక్సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపి ధర్మపురి అర్వింద్ తదితరులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నరు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరుగుతున్న ఈ పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

# నలుగురు మంత్రులకు బెదిరింపు లేఖలు

## ఒకే తరహాలో ఉన్న లేఖల సారాంశం

## పోలీసులకు ఫిర్యాదు చేసిన కందుల దుర్గేశ్ పిఎస్

అమరావతి, **ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):**:ఆంధ్రప్రదేశ్లో కొందరు కీలక మంత్రులకు అజ్ఞాత వ్యక్తుల నుంచి హెచ్చరికలతో కూడిన లేఖలు రావడం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. జాగ్రత్తగా ఉండాలంటూ పంపిన ఈ లేఖలపై భద్రతా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ఇప్పటికే మంత్రి కందుల దుర్గేష్ పీఎస్.. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్లకు కూడా ఇదే తరహా హెచ్చరిక లేఖలు అందాయి. ఒకే విధమైన సందేశంతో పలువురు మంత్రులకు లేఖలు రావడం వెనుక ఎవరు ఉన్నారన్న దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో లేఖపై పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ లేఖల వ్యవహారం అసెంబ్లీ లాబీల్లో విస్తృత చర్చకు దారి తీసింది. హెచ్చరిక లేఖల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ప్రభుత్వం మరింత జాగ్రత్తలు తీసుకునే అవకాశముందని తెలుస్తోంది. ఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. కందుల దుర్గేష్ మాట్లాడుతూ? 'మావోయిస్టుల పేరుతో వచ్చిన లేఖ చూసి కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. నాకు చాలా మంది ఫోన్లు చేశారు. నేను పనిచేసేది టూరిజం లాంటి చిన్న శాఖ. దీంట్లో మావోయిస్టులు లేక రాయాల్సినంత పెద్ద హడావిడి ఏముంటుంది. వ్యక్తిగతంగా, శాఖ పరంగా ఎక్కడ ఎలాంటి తప్పులు ఉండవు. ఎవరో ఉద్దేశపూర్వకంగానే ఈ లేఖలు రాసి ఉంటారు. మావోయిస్టులు లేఖలు ఇలా ఉండవు కదా?' అని అన్నారు.

# భక్తులతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వారిని గైడ్ చేయండి

**డ్యూటీ ప్రదేశంలో అప్రమత్తంగా ఉండాలి**

**సాయుధ బలగాల సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్**



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 11, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పరిధిలోని శ్రీశైలం నందు జరుగుచున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బందోబస్తు విధులకు స్పెషల్ పార్టీ, ఆర్ముడు రిజర్వు సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు సిబ్బంది కర్నూలు, నంద్యాల అన్నమయ్య మొదలగు జిల్లాల నుండి సుమారు 180 మంది సాయుధ బలగాల సిబ్బందికి బుధవారం జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీశైలంలో శివదీక్ష ధరించిన భక్తులకు సుధూర ప్రాంతాల నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రయాణించి దైవదర్శనానికి రావడం జరుగుతుందని కావున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా గౌరవప్రధంగా మాట్లాడుతూ వారు వెళ్ళవలసిన మార్గాల వైపు క్రమశిక్షణతో వెళ్లి దర్శనం చేసుకునే విధంగా దిశా నిర్దేశం చేయాలన్నారు. విధులలో ఉన్న సిబ్బంది ఎట్టి పరిస్థితులలోనూ సహనం కోల్పోరాదు. మీకు కేటాయించిన ప్రదేశాలలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలి. ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. బందోబస్తుకు వచ్చిన సిబ్బందిని రెండు సెక్షన్లుగా విభజించి చంద్రావతి కళ్యాణమండపం, ఫ్రీ క్యూ లైన్ ,లడ్డు కౌంటర్, గంగాధర మండపం, నంది సర్కిల్, దాసరి సత్రం ,ఆర్టీసీ బస్టాండ్ ,సిద్ధరామయ్య కాంప్లెక్స్ ,పాతాళగంగ, స్నాన ఘట్టాలు, పార్కింగ్ ప్రదేశాలలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్, శ్రీశైలం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జీవన్ గంగానాథ్ బాబు, రిజర్వ్



ఇన్స్పెక్టర్లు మంజునాథ్, బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం చేరుతున్న భక్తులకు కల్పించిన సౌకర్యాలపై సమగ్ర పర్యవేక్షణ

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్**

**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కూర్చొని క్యూలైన్లు, ట్రాఫిక్ నిర్వహణ, దర్శనాల ఏర్పాట్లు, అన్నదాన భోజనాల వసతులు, పార్కింగ్ ప్రదేశాలు, నడకదారి భక్తుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక విశ్రాంతి కేంద్రాలు, తాగునీరు, వైద్య శిబిరాలు తదితర సదుపాయాలను సిసి కెమెరాల ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ముఖ్యంగా తొక్కిసలాటకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో దర్శనాలు జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నడకదారిలో వచ్చే భక్తులకు ప్రత్యేక వైద్య బృందాలు, మొబైల్ అంబులెన్సులు, తాగునీటి సదుపాయాలు, శుచితా ఏర్పాట్లు, భద్రతా చర్యలు పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని వాహనాలను నియంత్రిత పార్కింగ్ ప్రదేశాలకు మళ్లిస్తున్నామని, భక్తులు పోలీసు సిబ్బంది




సూచనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. క్యూలైన్లలో తొందరపడకుండా, చిన్నపిల్లలు మరియు వృద్ధులను ప్రత్యేక శ్రద్ధతో చూసుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఎక్కువసేపు ఎండలో నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తగినంత తాగునీరు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన పక్షంలో వెంటనే భద్రతా సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కులు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ వ్యవస్థలను వినియోగించుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా తక్షణ స్పందన కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి, భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు.

# శ్రీశైలంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలానికి నడకదారిన భారీగా తరలివస్తున్న భక్తులకు అందిస్తున్న వైద్య సేవలపై నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం శ్రీశైలంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నడకదారిన పాదయాత్ర ద్వారా చేరుకున్న భక్తులకు అందిస్తున్న వైద్య చికిత్సలు, అత్యవసర సేవలు, ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సదుపాయాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు మరియు అస్వస్థతకు గురైన భక్తుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యక్షంగా ఆరా తీశారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కల్పించిన పడకల సదుపాయం, తాగునీటి ఏర్పాటు, విశ్రాంతి గదులు, శుభ్రత నిర్వహణ తదితర





అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఔషధాల లభ్యత, అత్యవసర మందుల నిల్వలు, అవసరమైన వైద్య పరికరాల అందుబాటు పరిస్థితిపై వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది హాజరు, డ్యూటీ చార్ట్, రోగుల నమోదు విధానం తదితర పరిపాలనా అంశాలను కూడా కలెక్టర్ సమీక్షించారు. భక్తులకు సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. సేవలలో నిర్లక్ష్యంచోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి భక్తుడికి అవసరమైన వైద్య సహాయం తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పాదయాత్ర ద్వారా వచ్చే భక్తుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు.

# శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సుల ఫ్రీక్వెన్సీ, రాకపోకల సమయాలు, వివిధ ప్రాంతాలకు బయలుదేరే బస్సుల షెడ్యూల్ తదితర అంశాలపై ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో బస్సులు సమయపాలన పాటిస్తున్నాయా లేదా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నాయా అన్న విషయాలను ప్రయాణికులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి తెలుసుకున్నారు. భక్తులకు స్పష్టమైన సమాచారం అందించేందుకు బస్టాండ్‌లో




సమర్థవంతమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి, ఏ బస్సు ఏ ప్లాట్‌ఫారమ్ వద్దకు వస్తుందో, ఏ సమయానికి బయలుదేరుతుందో నిరంతరం ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రద్దీ సమయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, భక్తులు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. అలాగే ప్రయాణికులకు కూర్చునే సదుపాయాలు తగినంతగా ఉన్నాయా లేదా, పారిశుధ్య పరిస్థితి ఎలా ఉందో, టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా జరుగుతోందా లేదా అన్న విషయాలను పరిశీలించారు. బస్టాండ్‌లో ఫ్యాన్లు సక్రమంగా పనిచేయాలనీ, త్రాగునీటి సదుపాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా, అవసరమైతే అదనపు బస్సులు నడపాలని, రాత్రి వేళల్లో కూడా సేవలను బలోపేతం చేయాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు.

# వేసవిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 11 రిపబ్లిక్ న్యూస్** రానున్న వేసవిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిపాలన భవనం సముదాయంలోని ఎంపీడీవో, తహసిల్దార్ ,వెలుగు, పశువైద్య కేంద్రాలలో ఆయన ఆయా అధికారులతో సమీక్షించారు. వేసవిలో అధికారులు ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముఖ్యంగా మంచినీటి సమస్య పరిష్కారం వైపు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ చర్యలు ఎప్పటికప్పుడు చేయించాలని ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అనంతరం ఆయా శాఖల పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్వతి ,ఎంపీడీవో లీలా మాధవి ,వెలుగు ఏపిఎం సుబ్రహ్మణ్యం ,తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవుల రామచంద్రయ్య, పూల చంద్రమౌళి, శ్రీధర్ రాజు, అర్జున్ రాయల్, బోయకొండ సుబ్బు ,సోము, రెడ్డి ,కళ్యాణ్ , ముని, ప్రభాకర్ నాయకులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో వ్యక్తికి రిమాండ్




**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 11 రిపబ్లిక్ న్యూస్** హత్యాయత్నం కేసులో వ్యక్తిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై నాగేశ్వరావు తెలిపారు. ఆయన కథనం మేరకు... మండలంలోని దిగువపల్లి పంచాయతీ కు చెందిన గంగులమ్మ సమీప బంధువు తమ్ముడు వరసైన నాగరాజా ఆస్తి విషయమై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి గాయపడ్డ మహిళ ను తిరుపతి రుయాకు తరలించడం జరిగింది. ప్రస్తుతం ఆమె కోరుకుంటుంది .అక్క పై హత్యాయత్నానికి పాల్పడిన నాగరాజును బుధవారం కొలింపల్లి క్రాస్ లో అరెస్ట్ చేసి పుంగనూరు న్యాయస్థానంలో హాజరుపరచగా జడ్జి నిందితున్ని రిమాండ్ కు ఆదేశించారు.

# జూటూరు హైవే రోడ్డు పక్కన నూతన పెట్రోల్ పంప్ ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి

**పాములపాడు ఫిబ్రవరి 11 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామ పొలిమేరలో బానకచెర్ల గ్రామానికి చెందిన రత్నమయ్య ఆహ్వానం మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్ ను నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, మండల నాయకులతో, గ్రామ నాయకులతో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి, ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డికి, టిడిపి సీనియర్ నాయకుడు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి లకు నూతన పెట్రోల్ బంక్ యాజమాన్యం



మరియు మండల నాయకులు, గ్రామ నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు మెడలో వేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ & మండల కన్వీనర్ మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి, మండల కన్వీనర్– జి.రవీంద్రారెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జి.హరిప్రసాద్ యాదవ్, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, బండ్లమూరి.వెంకటేశ్వర రావు, భాస్కర్ రెడ్డి, హరిప్రసాద్, సొసైటీల చైర్మన్ లు జనార్దన్ రెడ్డి, సి.గోవిందు, లక్ష్మీకాంత్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం భాషా, రుద్రవరం సురేష్, నారపరెడ్డి, జూటూరు పూసల కృష్ణ, హాఫీజ్, నాయిని మధు, నాయిని ఉపేంద్ర, నాగలక్ష్మి రెడ్డి, శివ శంకర్ స్వామి, కన్వీనర్ జి.మోహన్ రెడ్డి, క్లస్టర్ గిరిశ్వర్ రెడ్డి, రవికాంత్, మూర్తుజావలి, జాకీర్ హుసేన్, జమీల్, హెడ్ కానిస్టేబుల్ బి.వి.రమణ, మాండ్ర శివానందరెడ్డి పిఏ – మద్దిలేటి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఎప్పుడు అందుబాటులో లేని కొన్యాల ఉపసర్పంచ్ మల్లేశం

**హత్నూర:11 ఫిబ్రవరి 26( రిపబ్లిక్ న్యూస్)** హత్నూర మండల్ కొన్యాల గ్రామంలో ఎప్పుడు చూసినా అందుబాటులో లేకుండా ఉంటున్నాడు రెండవ వార్డ్ లో గెలిచి ఉప సర్పంచ్ గా ఎన్నికై రకరకాలుగా హామీలిచ్చి ఇప్పుడు ముఖం చాటేస్తున్నాడు వార్డుకు సంబంధించిన ప్రాబ్లమ్స్ చెబుదామంటే ఎప్పుడూ అందుబాటులో ఉండడం లేదు ఫోన్ చేసినా కలవడం లేదు ఫోన్ కలిసిన మాట్లాడడం లేదు ఇలాంటి ఉపసర్పంచ్ మాకు వద్దు అంటూ రెండో వార్డ్ కు సంబంధించిన వారందరమూ ఈరోజు నైటుకు నిర్ణయానికి వచ్చినాము సోమవారం రోజున పంచాయతి ఆఫీస్ లో రాతపూర్వకంగా కూడా రాసి ఈ ఉప సర్పంచ్ మాకు వద్దు అని తీర్మాన పత్రాన్ని సర్పంచ్ కార్యదర్శికి అందజేస్తామని తెలియజేస్తున్నాము.

ప్రజా రిపబ్లిక్



# అట్టహాసంగా మహా శివోత్సవం ఏర్పాట్లు

**మొట్టమొదటిసారిగా అరుణాచలేశ్వరుని కళ్యాణం**

**భక్తుల కోసం అదనంగా మరో 5వేల శివలింగాలు**

**ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ -భక్తుల నుంచి భారీగా స్పందన**



**అనంతపురం ఆధ్యాత్మికం, ఫిబ్రవరి 11,(రిపబ్లిక్ న్యూస్)**

ప్రజలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో క్షేమంగా ఉండాలని సంకల్పంతో నగరంలో మహాశివరాత్రి రోజున మహా శివోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీఐఐసి డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ తెలిపారు. అరుణాచలేశ్వరుని కళ్యాణం ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటిసారిగా జరుగుతోందన్నారు. అనంతపురంలో తొలిసారిగా జరుగుతున్న 10,800 శివలింగాల అభిషేకంలో పాల్గొనాలని, అరుణాచలేశ్వరుని కళ్యాణం కనులారా తిలకించాలని భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పాస్ ల పంపిణీ ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. భక్తుల నుండి వస్తున్నా స్పందన చూసాక, ముందుగా అనుకున్న 10800 శివలింగాలకు అందనంగా మరో 5వేల శివలింగాలను తెప్పిస్తున్నట్టు లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు. భక్తులు ఇంకా అధిక సంఖ్యలో వచ్చినా కూడా, ప్రతి ఒక్కరు కనీసం ఒక గ్లాస్ పాలతో అయినా శివుడికి అభిషేకం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అభిషేకానికి కావలసిన పూజా సామాగ్రిని ఉచితంగా అందిస్తున్నామన్నారు. భక్తుల కోసం అల్పాహారం, త్రాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు. అరుణాచలేశ్వరుని కళ్యాణోత్సవ అనంతరం, అరుణాచల దేవస్థాన ఆచారం ప్రకారం ఏక హారతి, నక్షత్ర హారతి, నందిహారతి లాంటి అనేక హారతులతో పాటు మహా మంగళహారతి కార్యక్రమం ఉంటుందని ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ తెలిపారు.

# ఎస్పీని కలిసిన డిసిసి అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ

**ఉపాధి హామీ పరిరక్షణ యాత్రకు పోలీసుల సహకారం కోరుతూ విజ్ఞప్తి**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 11)**

జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు, న్యాయవాది బి. క్రాంతి నాయుడు బోయ బుధవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి నాయకులతో కలిసి ఎస్పీ కార్యాలయానికి వెళ్లిన ఆయన, ఎస్పీ కి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి చేపడుతున్న ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర ఈ నెల 17వ తేదీన కర్నూలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం సహకారం అందించాలని ఎస్పీ ని కోరారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఐఎన్టీయుసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ పీర్ ఖాద్రి భాష, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్‌సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా చైర్మన్ ఈ. లాజరస్, ఐఎన్టీయుసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు జాన్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అడ్డుకుందాం

**ఐసీడీఎస్ సీడీపీఓ అనూరాధ**



**అనంతపురం క్రైమ్, ఫిబ్రవరి 11, (రిపబ్లిక్ న్యూస్):**

బాల్య వివాహాలతో అమ్మాయిల జీవితం ప్రమాదంలో పడినట్లేనని ఐసీడీఎస్ అనంతపురం అర్బన్ ప్రాజెక్ట్ సీడీపీఓ అనూరాధ, సూపర్ వైజర్ కదిరి హేమలత అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ విముక్త భారత్ ప్రచార రథాన్ని అనంతపురం ఐదో రోడ్డులోని ఆర్.కే.నగర్, ఎర్రనేల కొట్టాల, చర్చి స్కూల్ లో బాల్య వివాహ లపై బుధవారం ప్రచారం నిర్వహించారు.

**బాల్య వివాహాలు నిర్వహిస్తే చట్టపరమైన శిక్షలు**

ఈ సందర్భంగా సీడీపీఓ అనూరాధ, సూపర్ వైజర్ కదిరి హేమలత మాట్లాడుతూ అనంతపురంలో బాల్య వివాహాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. బాల్య వివాహాలు నిర్వహిస్తే ఎదురయ్యే చట్టపరమైన శిక్షలపై ప్రజలకు విస్తృత అవగాహన అవసరమన్నారు. వివాహ వయసు అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండి ఉండాలని పేర్కొన్నారు. అంతకంటే తక్కువ వయసున్న వారు ఎవరైనా పెళ్లి చేసుకుంటే రెండేళ్లు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తారని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098కి ఫోన్ చేసి తెలపాలని సూచించారు. అనంతరం బాల్య వివాహ విముక్తి రథంపై సంతకాలు చేశారు. బాల్యవివాహాలపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, జిల్లా బాలల పరిరక్షణ సోషల్ వర్కర్ తోపుల వెంకట్ కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో మహిళల భద్రత కోసం డ్రోన్ పాట్రోలింగ్ ను ఎక్కువగా అమలు చేయాలి..

**మాదకద్రవ్యాల నిర్మూలన కోసం బహుముఖ కార్యాచరణను రూపొందించి అమలు చేయాలి.. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**ఏపీ బ్యూరో ఇంచార్జ్, ఫిబ్రవరి 11 - (రిపబ్లిక్ న్యూస్ ) -**

జిల్లాలోని కళాశాలలు, విద్యాసంస్థలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు డ్రోన్ పట్రోలింగ్‌ను విస్తృతంగా అమలు చేయాలని మాదకద్రవ్యాల నిర్మూలన కోసం బహుముఖ కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పోలీసు శాఖను ఆదేశించారు. మదనపల్లి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జిల్లాలో శాంతి భద్రతలు, మహిళల సంరక్షణ మాదక ద్రవ్యాల నిర్మూలన, తదితర అంశాలపై జిల్లా లోని డిఎస్పీలు, ఇన్స్ పెక్టర్లతో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలిసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా లో ఐవీఆర్ఎస్ ద్వారా మహిళలపై నేరాలపై ప్రజల నుండి తీసుకున్న అభిప్రాయాలు, మహిళలపై నేరాలు, నివేదించబడిన కేసులు, అవగాహన కార్యక్రమాలు మరియు మాదకద్రవ్యాలపై ప్రజల నుండి తీసుకున్న అభిప్రాయాలు నమోదైన కేసులు అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళలపై నేరాలను సమూలంగా రూపు మాపేందుకు రెవెన్యూ శాఖ సమన్వయంతో సమగ్ర కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడే వారిపై పీడీ చట్టం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళా విద్యాసంస్థలు, ఆసుపత్రులు, హాట్‌స్పాట్ ప్రాంతాల్లో డ్రోన్ నిఘాను మరింత పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రోన్ పెట్రోలింగ్ విధానం, కేసులపై తీసుకున్న చర్యలను అవగాహన కార్యక్రమాలలో తెలియజేయాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల గుర్తించబడిన అక్రమ నెట్ వర్క్ ల కార్యకలాపాలపై పోలీసు యంత్రాంగం బహుముఖ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతుందని పునరావృతంగా నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై పీడీ చట్టం అమలు చేయాలని తెలిపారు. మాదక ద్రవ్యాల కేసులలో నేరస్తులు అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి, చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమీప జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాలలో ఉన్న ఆస్తులు, వాహనాలు తదితర వివరాలను కూడా సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. యువత పై ప్రత్యేక దృష్టి సారించాలని, గుర్తించబడిన కేసుల్లో ఎక్కువ మంది 2030 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులేనని, యువత మాదకద్రవ్యాల వైపు వెళ్లకుండా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు మరింత ఎక్కువగా మండల, గ్రామ, కళాశాల, పాఠశాలలలో నిర్వహించాలని అన్నారు. డీ - అడిక్షన్ కేంద్రాల ఏర్పాటుచేసి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం డ్రోన్ల వినియోగాన్ని పెంచాలని, రాత్రి వేళల్లో కూడా పట్రోలింగ్‌కు అనువైన హై కెపాసిటీ డ్రోన్లు వినియోగించుకోవాలని ఈ నేపథ్యంలో డ్రోన్ కార్పొరేషన్ ద్వారా అదనపు డ్రోన్లను తీసుకుని, అవసరమైన పోలీస్ స్టేషన్ పరిధుల్లో డ్రోన్ పట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. డ్రోన్ పెట్రోలింగ్ ద్వారా ప్రజల్లో భద్రతా భావన పెరుగుతుందని, నేరాల నివారణకు ఇది ప్రభావవంతమైన చర్యగా నిలుస్తుందని తెలిపారు. జిల్లాకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈగల్ క్లబ్ సభ్యుల మెగా సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, ఇన్స్ పెక్టర్లతో తదితరులు పాల్గొన్నారు..

# పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ట్రాన్స్ కో యంత్రాంగం..



**ఏపీ బ్యూరో ఇంచార్జ్, ఫిబ్రవరి 11 - (రిపబ్లిక్ న్యూస్ ) -**

కడప మదనపల్లె హైవే రోడ్డు లో అంగళు ళ్ల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రోడ్డుకు మధ్యలో కరెంట్ ఫోల్ అలాగే ఉంచి తారు వేశారని అది కూడా 11 కె.వి లైన్ పోల్. దీన్ని చూస్తే ట్రాన్స్ కో అధికారుల నిర్లక్ష్యమా. లేక హైవే రోడ్డు అధికారుల అలసత్వమా అంటూ మూడు రోజులకు ముందు పత్రికలో వచ్చిన కథనానికి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ శాఖ ఏఈ శంకర్ రెడ్డి తక్షణమే స్పందించి ఆయన ప్రత్యేక చొరవతో రోడ్డుకు అడ్డంగా ఉన్న ఫోల్ ను తొలగింపజేశారు. విద్యుత్ సబ్ స్టేషన్ పక్కనే ఈ పోల్ ఉండడంతో ప్రమాదాలకు నెలవుగా మారడంతో జరగరాని ప్రమాదం సంభవిస్తే బాధ్యులెవరని స్థానిక ప్రజలు మండిపడ్డారు. స్థానిక ప్రజలు మీడియా దృష్టికి తీసుకురావడంతో కథనం ప్రచురించారు. ఈ కథనానికి కదిలిన యంత్రాంగం ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తక్షణమే స్పందించి పోల్ ను తొలగించారు. విద్యుత్ వైర్లు ఎత్తు తగ్గుగా ఉండడంతో దానిని కూడా దృష్టిలో పెట్టుకొని అక్కడ నుంచి పూర్తిగా తొలగించేశారు. స్థానిక యువ నాయకుడు ముత్రా దామోదర్ రెడ్డి ఈ ఘటనపై స్పందిస్తూ మదనపల్లి కడప హైవే రోడ్డులో విద్యుత్ పోల్ అలాగే ఉంచి తారు రోడ్డు వేశారు. ఈ విషయంపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తారు రోడ్డు వేసిన ఇంజనీర్ ను సంప్రదించామని అతను స్పందించకపోగా నిర్లక్ష్యం గా వ్యవహరించాడని ముత్రా దామోదర్ రెడ్డి వాపోయాడు. ఈ విషయంపై ఫేస్ బుక్ లో పోస్ట్ పెట్టానని పత్రిక పాత్రికేయుడు శర్మ దృష్టికి తీసుకెళ్లానని పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ట్రాక్స్ కో అధికారులు తక్షణమే స్పందించి ఏఈ శంకర్ రెడ్డి చొరవతో రోడ్డుకు అడ్డంగా ఉండడంతో స్థానిక ప్రజల సూచనలతో తొలగించారు. ఆయన ప్రత్యేక చొరవతో పోల్ ను తొలగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి ప్రమాదాలు



జరగకుండా స్థానిక ప్రజల సూచనలతో రోడ్డుకు అడ్డంగా ఉన్న పోల్ ను మార్చినందుకు కురబలకోట మండల ప్రజలు అభినందించారు..

# విజయవంతంగా ముగిసిన రచ్చబండ కార్యక్రమాలు..


**గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతంపై నేతల దృష్టి.. -ప్రజా సంక్షేమమే ప్రధాన అజెండా..**











**ఏపీ బ్యూరో ఇంచార్జ్, ఫిబ్రవరి 11 - (రిపబ్లిక్ న్యూస్ ) -**

మదనపల్లి రూరల్ మండలంలోని బసినికొండ, రామాచార్లపల్లి, పోతబోలు గ్రామ పంచాయతీల్లో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు పరిశీలకులు మనూజారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, వి.యస్. రెడ్డిల ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసాయి. గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా సమావేశాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. బసినికొండ గ్రామ పంచాయతీ అధ్యక్షుడిగా పఠాన్ బావ జాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ వెంకటరమణ, భాస్కర్ రెడ్డి, ముబీన (ఎంపీటీసీ), మహబూబ్ బాషా, అనిల్ కుమార్, సుధాకర్, రమణ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రామాచార్లపల్లి గ్రామపంచాయతీ అధ్యక్షుడిగా కత్తి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ లక్ష్మీదేవి, గంగాధర్, రహంతుల్లా, కత్తి మంజు, మురళి, ఆంజప్ప, శివ, షఫీ, చైతన్య తదితరులు పాల్గొన్నారు. పోతబోలు గ్రామపంచాయతీ అధ్యక్షుడిగా శివయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరయ్య, నాగరాజా, రత్నయ్య, వెంకటేశు, వెంకటరమణ, మురాది, కరీముల్లా, బాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ గ్రామ కమిటీ అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రచ్చబండ కార్యక్రమాల ద్వారా గ్రామ అధ్యక్షుల ఎన్నికలు కొనసాగుతాయని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదే విధంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలపై కూడా నేతలు మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతూ “జగన్ 2.0” లక్ష్యాలతో ముందుకు సాగుతుందని, ప్రజా సంక్షేమమే ప్రధాన అజెండాగా పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు..

# కర్నూలులో దామోదరం సంజీవయ్య జయంతి ఘనంగా నిర్వహించేందుకు దళిత సంఘాల తీర్మానం





**కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 11, (కుదిరి పబ్లిక్ న్యూస్)** కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ నందు సాంబార్లో 11 రెండో నెల 2026 11 గంటలకు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ సోషల్ వెల్ఫేర్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి ఉత్సవాలు గ్రాండ్గా జరుపుట కొరకు ఎస్ ఎస్ సి ఎస్ టి బి సి ప్రజా సంఘాలు సలహాలు తీసుకొని ఘనంగా నిర్వహించిన కొరకు కర్నూలు జిల్లా కలెక్టర్ దళిత గిరిజన కుల సంఘాలు నాయకులు పాల్గొనడం జరిగింది,ఈ సందర్భంగా మాదిగ జేఏసీ నాయకులు సోమ సుందరం మాదిగమాదిగ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు ఆర్జే ప్రకాష్ మాదిగ సుధాకర్, ముప్పసాని సుధాకర్, రెడ్డి పోగు కళావతి, మాదిగ ప్రభాకర్, రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొని సలహాలు అందించడం జరిగింది, మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని ఘనంగా14,2,2026 ఉదయం 9 గంటలకు కలెక్టర్ కార్యాలయం నందు చిత్రమాటానికి పూలమాలవేసి కలెక్టర్ ఆఫీస్ నుండి ర్యాలీగా దామోదరం సంజీవయ్య స్టాచ్ వరకు నందికొట్కూరు రోడ్డు ర్యాలీ నిర్వహించి అక్కడ పూలమాలలు వేసి కేక్ కట్ చేసి వేదిక మీద దళిత సంఘ నాయకులు పాల్గొని కార్యక్రమాలు మాట్లాడుకోవడం కోసం అందరూ కలిసి రావాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగస్తులు కూడా పాల్గొని సభను జయప్రదం చేయాలని రాజకీయ నాయకులు కూడా ఎమ్మెల్యేలకు మంత్రులకు ఎంపీ కి ఈ ప్రోగ్రాంలో దామోదర సంజీవయ్యకు నివాళు లర్పించాలని దళిత సంఘ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తీర్మానించడం జరిగినది, జీవిత చరిత్ర గురించి పోస్టర్ వేసి పాంప్లెట్ వేసి ఫ్లెక్సీలు కట్టి మైకులో ప్రచారం చేస్తూ ఘనంగా నివాళు లర్పించడానికి అందరూ తీర్ ఉంచడంమార్చడం జరిగినది ర్యాలీకి కావున ఈ యొక్క ర్యాలీలో ఘనంగా నిర్వహించడం కొరకు నివాళులర్పించడం కొరకు ఎమ్మార్పీఎస్ తదితర అనుబంధ సంఘాల అందరు కూడా పాల్గొని దామోదర సంజీవయ్య జయంతిని సభను జయప్రదం చేయాలి,అందరూ కలిసి రావాలని జాయింట్ ఆక్షన్ కమిటీ తరఫున తెలియజేయడమైనది ఇట్లు ఇట్లు దళిత సంఘ ప్రజా సంఘ నాయకులు జేఏసీ ఈ సందర్భంగా ప్రజా సమస్యల పైన పోరాటం చేసిన సీనియర్ నాయకులకు మరియు మహిళలకు సన్మానించాలని తీర్మానించడమైనది ఇట్లు జాయింట్ యాక్షన్ కమిటీ ఇట్లు సీనియర్ నాయకులు సోమసుందరం ఎమ్మార్పీఎస్ ఫౌండర్ మరియు ప్రజా సంఘ,అనంతరత్నం మాదిగ.నరేష్ మాదిగ.విజయ్ మాదిగ కళాకారుల బృందం.రాము మాదిగ. దరూర్ గోపి మాదిగ. తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగాశ్రీ బుగ్గ రామేశ్వర బ్రహ్మోత్సవాలను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు







**ఓర్వకల్లు ప్రతినిధి, ఫిబ్రవరి 11, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలము, కాల్వబుగ్గ గ్రామము లో ఉన్న శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానము నందు, ఈనెల 14 నుండి 19 వరకు జరుగు మహా శివరత్రి ఉత్సవాల ఏర్పాట్లను బుధవారం రోజు కర్నూల్ సబ్ డివిజన్ పోలీసు అధికారి శ్రీ జీ.బాబు ప్రసాద్, కర్నూలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీ.చంద్ర బాబు నాయుడు, ఓర్వకల్లు పోలీసు స్టేషన్ SI U.సునిల్ కుమార్ మరియు ఉలిందకొండ పోలీసు స్టేషన్ SI A.ధనుంజయ, ఆలయ పరిసర ప్రాంతాలన్నియు పరిశీలించి, ఆలయ కమిటీ మరియు ఆలయ జూా లకు భద్రత ఏర్పాట్ల గురించి సూచనలు ఇచ్చి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరపాలని సూచించినారు

# కృష్ణ నందిలో మహాశివరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాట్లు

## 14 నుంచి 18 వరకు మహాశివరాత్రి ఉత్సవాలు



ఎంపీడీవో గాయత్రికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఈవో రామాంజనేయ శర్మ

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 11, (రిపబ్లిక్ న్యూస్):-** ప్రసిద్ధిగాంచిన నవనందుల ఆలయాల్లో ప్రధానమైన విష్ణు నందీశ్వర క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఈ నెల 14 నుంచి 18 తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఇందుకోసం క్షేత్రంలో ఆలయ అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. గత రెండు రోజుల నుంచి కోనేరు శుభ్రపరుస్తూ గుడి ఆవరణలో పారిశుధ్య పనులు చేపట్టారు. అయితే ఎంపీడీవో గాయత్రి, డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం కృష్ణ నంది క్షేత్రంలో జరిగే పారిశుధ్య పనులను బుధవారం పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులను వారు స్వయంగా పర్యవేక్షించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని ఆలయ ఇన్చార్జి కార్యనిర్వహణాధికారి రామాంజనేయ శర్మకు సూచించారు. ముందుగా క్షేత్రానికి చేరుకున్న ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలు స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి చక్రధర్ ఉన్నారు.ఈ క్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి రామాంజనేయ శర్మ పల్లె సోమశేఖర్ రెడ్డితో కలిసి ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలకు మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. కాగా క్షేత్రంలో మహా శివరాత్రి ఉత్సవాలు దృష్టిలో పెట్టుకొని వెంగళరెడ్డి పేట గ్రామ సర్పంచ్ పల్లె నాగమణి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా క్షేత్రానికి చేరుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వసతి సదుపాయాల కోసం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.



కృష్ణనందిలో కోనేరు శుభ్రం చేస్తున్న దృశ్యం

# భక్తులు శ్రీశైలం చేరుకోవడానికి చేసిన ఏర్పాట్లను పరిశీలన

## -అటవీ శాఖ ఫీల్డ్ డైరెక్టర్ విజయ్ కుమార్











**నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 11, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల ప్రాజెక్ట్ టైగర్ సర్కిల్, అటవీ శాఖ ముఖ్య సంరక్షకుడు ఫీల్డ్ డైరెక్టర్ విజయ్ కుమార్ శివరాత్రి సమయంలో టైగర్ రిజర్వ్ గుండా నడిచి వెళ్ళే యాత్రికులు శ్రీశైలం దేవస్థానం చేరుకోవడానికి చేసిన ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను నియంత్రించడానికి, యాత్రికుల సంక్షేమానికి కృషి చేస్తున్న అధికారులు, ప్రొటెక్షన్ వాచర్లు, వాలంటీర్లు సహా ప్రాజెక్ట్ టైగర్, ఆత్మకూర్ డివిజన్ సిబ్బంది కృషి ప్రశంసనీయం. టైగర్ రిజర్వ్ ప్రవేశ ద్వారం నుండి భీమునికొలను వరకు 7 ప్రదేశాలలో తాగునీరుఅందించబడింది. యాత్రికులకు మందులు సరఫరా చేయడానికి, ప్రథమ చికిత్సఅందించడానికి ప్రైవేట్ ఆసుపత్రుల సహాయంతో 5 వైద్య శిబిరాలను నియమించారు. భక్తులకు మజ్జిగ కూడా అందించారు. జీవ వైవిధ్యంపై దుష్ప్రభావాలను నియంత్రించడానికి, కాలినడకన వెళ్ళే భక్తుల సంక్షేమం కోసం ప్రొటెక్షన్ వాచర్లు, వాలంటీర్లు సహా దాదాపు 400 మంది అటవీ సిబ్బందిని అన్ని (7) ప్రదేశాలలో (3) షిఫ్టులలో నియమించారు. ఆహార సరఫరాదారులందరికీ ఆహార సరఫరా కోసం స్టీల్ ప్లేట్లు, గ్లాసులను ఉపయోగించాలని, ప్రాంగణాన్ని ప్లాస్టిక్ లేకుండా ఉంచాలని కూడా సూచించబడింది, తదనుగుణంగా (5) యాత్రికులకు ఆహారం సరఫరా కోసం ఉపయోగిస్తున్న ప్రదేశాలు. అనారోగ్యంతో బాధపడుతున్న లేదా ఏదైనా అత్యవసర సహాయం అవసరమైన యాత్రికులను రక్షించడానికి స్పెషల్ ఫారెస్ట్ సిబ్బందిని స్ట్రెచర్లతో అందుబాటులో ఉన్నారు.వైర్లెస్ సెట్లు, వాకీ-టాకీల ద్వారా పరిస్థితిని పర్యవేక్షించడానికి ఆత్మకూర్ హెడ్ క్వార్టర్స్ 24 గంటలూ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది.టైగర్ రిజర్వ్ యాత్రికులు కాలినడకన పుణ్యక్షేత్రానికి చేరుకోవడంతో టైగర్ రిజర్వ్ కోర్ ప్రాంతం నుండి తరిమివేయబడిన పులుల కదలికపై ఎన్ ఎస్ టి ఆర్ సిబ్బంది నిఘా ఉంచారు. శ్రీశైలం ఆలయానికి దారితీసే ఫుట్ ట్రాక్ అటవీ మంటలను ఆర్పడానికి అగ్ని ప్రమాదాలను ట్రాక్ చేయడానికి పైలట్లతో డ్రోన్లను కూడా అందుబాటులోఉంచుకున్నారు.నంద్యాల సీసీఎఫ్, ఎఫ్ డి పి టి యాత్రికులతో మాట్లాడుతూ, ఎన్ ఎస్ టి ఆర్ అధికారులు చేసిన ఏర్పాట్లపై చాలా మంది యాత్రికులు సంతృప్తి వ్యక్తం చేశారని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను నియంత్రించడానికి తీసుకున్నచొరవతీసుకున్నారు.ప్రాజెక్ట్ టైగర్ కేవలం 30% మందితో మాత్రమే నడుస్తున్నందున, యాత్రికుల రద్దీని నిర్వహించడంలో ఎం ఎస్ టి ఆర్ అధికారులకు తమ సాధ్యమైనంత సహాయాన్ని అందించాలని సి సి ఎఫ్ జిల్లా పరిపాలనను కోరారు. సహజ వనరులను రక్షించే ప్రాథమిక బాధ్యతను యాత్రికులు సహకరించాలన్నారు.

# యాగంటి మహాశివరాత్రి వేడుకలకు విస్తృత ఏర్పాట్లు



**బనగానపల్లి ఫిబ్రవరి 11రిపబ్లిక్ (న్యూస్)** బనగానపల్లె సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 14 నుండి18 తేదీవరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా భారీ స్థాయిలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈసారి గత సంవత్సరంతో పోలిస్తే భక్తుల రాక మరింత పెరుగుతుందని అంచనా వేస్తూ దేవస్థానం అధికారులు సమగ్ర ప్రణాళికను అమలు చేస్తున్నారు.

దేవస్థానం ఈవో పాండురంగ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు శాఖతో సమన్వయం చేసి రహదారులపై ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేయనున్నారు.స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన క్యూలైన్ వ్యవస్థను సిద్ధం చేపట్టారు చిన్నపిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దర్శన సౌకర్యాలు కల్పిస్తున్నారు. క్యూలైన్లలో నీడ ఏర్పాట్లు, తాగునీటి పంపిణీ కేంద్రాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్స్ సదుపాయాన్ని కూడా సిద్ధంగా ఉంచుతున్నారు.భక్తుల భద్రత కోసం సీసీ కెమెరాలు, అదనపు భద్రతా సిబ్బంది నియామకం చేపట్టారు. ప్రసాదాల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో శుభ్రత పనులు వేగవంతం చేశారు.మహాశివరాత్రి రోజున ప్రత్యేక పూజలు, అభిషేకాలు, జాగరణ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారు. యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయ కమిటీ మరియు ఈవో పాండురంగరెడ్డి సమన్వయంతో ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు.ఈ మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు యాగంటి క్షేత్రాన్ని సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందనున్నారు.

# ఉత్సవాలను విజయవంతం చేసి మంచి పేరు తెచ్చుకుందాం

- విజయవంతం అయ్యేందుకు సమిష్టి సహకారం అవసరం - ఉత్సవాల సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు

- మహానందీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాలు సమర్పించారు







**మహానంది, ఫిబ్రవరి 11,( రిపబ్లిక్ న్యూస్)** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, సమిష్టి సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేసి మంచి పేరు తెచ్చుకుందామని నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్ అన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా మహానంది లోని పొచా బ్రహ్మానందరెడ్డి డార్మెటరీ భవనంలో బుధవారం ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రెండవ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్ మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆలయ ప్రాంగణాల్లో పారిశుధ్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పందులు, గుర్రాలు సంచరించకుండా వాటి యజమానులతో మాట్లాడి నోటీసులు జారీ చేయాలన్నారు. మహానందీశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి తోపులాటలు లేకుండా చూడాలన్నారు. లింగోద్భవ సమయంలో జరిగే అభిషేక పూజలకు ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానం పలకాలన్నారు. నంద్యాల ఎస్పీ మందా జావళి మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సుమారు వందమందికి పైగా పోలీసు సిబ్బంది బందోబస్తు వీధుల్లో ఉంటారన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. దొంగతనాలు జరగకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని అన్నారు. పార్కింగ్ ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. క్యూ లైన్ లలో తొక్కి సలాటలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిమ్మాపురం, బుక్కాపురం గ్రామాల్లో ఉన్న మద్యం దుకాణాలను ఉత్సవాల రోజుల్లో మూసివేస్తామని ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి స్పష్టం చేశారు. సమావేశంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, సిఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్సై రామ్మోహన్ రెడ్డి, మహానంది ఏఈఓ మధు, ఆలయ సూపరింటెండెంట్లు శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు, సుబ్బారెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పన్నుల బకాయిల వసూళ్లపై
# కఠిన చర్యలు తీసుకోవాలి
### జీఎస్టీ అమలుపై సమీక్షలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశాలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 11)**
జిల్లాలో పన్నుల వసూళ్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బకాయిలపై కఠినంగా వ్యవహరించి వసూలు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్‌ను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జీఎస్టీ అమలుపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జీఎస్టీ సెక్షన్ 51 ప్రకారం అన్ని ప్రభుత్వ విభాగాలు, స్థానిక సంస్థలు తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించారు. ప్రతి నెల 20వ తేదీలోపు రిటర్నులు దాఖలు చేయాలని, లావాదేవీలు లేకపోయినా 'నిల్' రిటర్నులు సమర్పించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. జిల్లాలో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల వివరాలను కమర్షియల్ ట్యాక్స్ శాఖకు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా కాంట్రాక్టర్లు సక్రమంగా పన్నులు చెల్లిస్తున్నారో లేదో తనిఖీ చేయవచ్చన్నారు. నకిలీ బిల్లులతో పన్ను ఎగవేస్తున్న బోగస్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. మైనింగ్ లైసెన్సులు జారీ చేసే ముందు రిజిస్ట్రేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని మైన్స్ శాఖ అధికారులను ఆదేశించారు. పన్ను బకాయిలు ఉన్న వారి ఆస్తులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆస్తుల బదిలీ జరగకుండా రిజిస్ట్రేషన్ శాఖ, బకాయిల వసూళ్లకు బ్యాంకర్లు కమర్షియల్ ట్యాక్స్ శాఖకు సహకరించాలని కోరారు. ఇంజనీరింగ్ విభాగాలు (ఆర్ & బి, పంచాయతీ రాజ్ తదితరులు) జీఎస్టీ రిజిస్ట్రేషన్ ఉన్న కాంట్రాక్టర్లకే టెండర్లు కేటాయించాలని స్పష్టం చేశారు. జీఎస్టీ రేట్లు తగ్గినప్పుడు ఆ ప్రయోజనం నేరుగా వినియోగదారులకు అందుతున్నాయో లేదో లీగల్ మెట్రాలజీ అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని ఆదేశించారు. కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ పన్నుల వసూళ్లు, బకాయిల స్థితిగతులపై వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఆర్ & బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.




## నంద్యాలకు బయలుదేరిన
# మహానందీశ్వర దంపతులు



**మహానంది, ఫిబ్రవరి 11, (రిపబ్లిక్ న్యూస్)**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరి దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి వారి కళ్యాణోత్సవానికి పెళ్లి పెద్దలైన నంద్యాల లోని శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి వారిని ఆహ్వానించేందుకు మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులు బుధవారం నంద్యాలకు బయలుదేరారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భాజా భజంత్రీలు మేళ తాళాల మధ్య స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకుని వెళ్లారు. నంద్యాలకు స్వామి అమ్మవార్లు వెళు ండగా గ్రామ గ్రామాన భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు.






## కళావేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

**మహానంది, ఫిబ్రవరి 11,( రిపబ్లిక్ న్యూస్)**
మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసంగీకులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, ఏఎస్పీ మందా జావళి కోరారు. మహానంది ఈవో శ్రీనివాసరెడ్డి, సీఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి లతో కలిసి బుధవారం కళా వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు.



## శ్రీశైలం నడకదారిలో పెద్దపులి కలకలం...
### ఊపిరిబిగపట్టిన భక్తులు!


**శ్రీశైలంఫిబ్రవరి 11,(రిపబ్లిక్ న్యూస్):**
శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి పాదయాత్రగా వెళుతున్న భక్తులకు భయంకరమైన అనుభవం ఎదురైంది. నల్లమల అటవీ మార్గంలో వారికి ఏకంగా ఓ పెద్దపులి ఎదురుపడింది. మార్కాపురం జిల్లా డోర్నాల మండలం పరిధిలోని పెద్దచెరువు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో భక్తులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే, శివరాత్రిని పురస్కరించుకుని శ్రీశైలానికి కాలినడకన వెళుతున్న భక్తుల బృందానికి దారి పక్కన పొదల్లో పెద్దపులి కనిపించింది. కొద్దిసేపు భక్తులను తీక్షణంగా చూస్తూ అక్కడే నిలబడింది. అటవీశాఖ అధికారుల హెచ్చరికలతో అప్రమత్తంగా ఉన్న భక్తులు, భయంతో పరుగులు తీయకుండా నిల్చుండిపోయారు. ఇరువైపులా నిశ్శబ్దం నెలకొనగా, క్షణక్షణం ఉత్కంఠగా గడిచింది. కొంతసేపటికి ఆ పులి నెమ్మదిగా అడవిలోకి వెళ్లిపోవడంతో భక్తులంతా ఊపిరి పీల్చుకున్నారు. 'శ్రీశైలం మల్లన్నే కాపాడాడు', 'ఓం నమశ్శివాయ' అంటూ భక్తితో నినాదాలు చేస్తూ తమ యాత్రను కొనసాగించారు. ఈ ఘటనను ఓ వాహనదారుడు తన సెల్‌ఫోన్‌లో వీడియో తీశారు. అన్నదాన శిబిరానికి సరుకులు తీసుకెళుతున్న ఆయన, ఈ వీడియోను ఇతర యాత్రికులకు చూపించి వారిని అప్రమత్తం చేశారు.



# 14 నుంచి ఓంకారంలో మహాశివరాత్రి ఉత్సవాలు

### భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 11, (రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల అటవీ ప్రాంతంలోని మహిమాన్వితమైన అతి పురాతన శైవ క్షేత్రం ఓంకార క్షేత్రంలో ఈనెల 14 నుంచి 18 వరకు మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా వారు బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఐదు రోజులపాటు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఈనెల 14వ తేదీ రాత్రి బండి ఆత్మకూరులో శ్రీవారల ఉత్సవమూర్తులను పల్లకిలో కూర్చోబెట్టి మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో భక్తులు గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ మరుసటి రోజు 15వ తేదీ ఆదివారం ఉత్సవమూర్తులు ఉషఃకాలమందు మంగళ వాయిద్యాలతో బండి ఆత్మకూరు నుండి బయలుదేరి సింగవరం, సోమయాజుల పల్లె గ్రామాల యందు గ్రామోత్సవం జరుపుకొని ఓంకార క్షేత్రానికి చేరతారన్నారు. అదే రోజు ప్రాతఃకాలమున గణపతి పూజ, రక్షాబంధనం, ధ్వజారోహణ వంటి ప్రత్యేక పూజలతో ఆలయ అర్చకులు మహాశివరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ చేయడం జరుగుతుందన్నారు. అదే రోజు సాయంకాల సమయంలో యాగశాల ప్రవేశము, రాత్రి లింగోద్భవ కాలమునందు మూలవరులకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన


ఓంకారంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న చైర్మన్ అల్లె చెన్నారెడ్డి

అనంతరం తెల్లవారుజామున శ్రీవారి ఉత్సవమూర్తులకు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరపబడునని వారు వెల్లడించారు. 16న నంది వాహనంపై ఉత్సవం, 17న ధూప దీప నైవేద్యాల అనంతరం బలిహరణ


మాట్లాడుతున్న ఈవో నాగప్రసాద్

సమర్పించి సాయంత్రం నాలుగు గంటల నుండి రథోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే రోజు రాత్రి వసంతోత్సవం నిర్వహిస్తామనీ తెలిపారు. 18న ధూప దీప నైవేద్యాలనంతరం శ్రీవారి ఉత్సవమూర్తులు ఓంకారం నుండి బయలుదేరి గ్రామోత్సవం జరుపుకొని బండి ఆత్మకూరు చేరతారని వివరించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విన్నవించారు. ఇప్పటికే మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఓంకార క్షేత్రం చేరుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వసతి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మహాశివరాత్రి రోజు రాత్రి జాగారం చేసే భక్తుల కాలక్షేపం కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా ప్రభుత్వ సేవలు అందించాలి
### ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో జిల్లా ముందుండాలి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 11)**
ప్రజలు సంతృప్తి చెందే విధంగా అన్ని ప్రభుత్వ శాఖలు సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో 'పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్' అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల పనితీరుపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ఫీడ్‌బ్యాక్ సానుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో జిల్లా ర్యాంక్‌లో ముందు స్థానంలో నిలవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రేషన్ సరుకులపై దృష్టి: రేషన్ సరుకులు అర్హులందరికీ సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, సరుకుల నాణ్యతను కచ్చితంగా పర్యవేక్షించాలని డీఎస్ఓను ఆదేశించారు. దీపం గ్యాస్ సేవలపై ఆదేశాలు: గ్యాస్ డెలివరీ సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, బిల్లుకు మించి డబ్బులు వసూలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్వోకు సూచించారు. విద్యుత్ సేవలు: విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా



చూడాలని, ఫిర్యాదులపై సిబ్బంది తక్షణ స్పందన చూపాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈకి ఆదేశించారు. విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి: పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో హాజరయ్యేలా చూడాలని, పిల్లలకు అర్థమయ్యేలా బోధన కొనసాగించాలని డిఇఓకు సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వడ్డించాలని, రుచి మరియు నాణ్యత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వేరుశనగ చిక్కి కూడా నాణ్యతతో అందించాలని ఆదేశించారు. స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యక్రమాలు: ఈ పథకాల ద్వారా ప్రజలకు




మెరుగైన సేవలు అందించాలని, హాజరు నమోదును కచ్చితంగా నిర్వహించాలని జడ్పీ సీఈవోను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖ: ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించి శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా రిజిస్ట్రార్‌కు సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, డీఎస్వో రాజా రఘువీర్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్, డిఇఓ సుధాకర్, సమగ్ర శిక్ష ఏపీసీ లోకరాజు, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాలల సంరక్షణ కేంద్రాల నిర్వహణ తప్పనిసరి
### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 11)**
జిల్లాలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలు, జువెనైల్ జస్టిస్ చట్టం-2015 ప్రకారం సక్రమంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. నిబంధనల అమలులో ఎలాంటి లోపాలు ఉన్నా సంబంధిత సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
బుధవారం కలెక్టరేట్‌లో బాలల సంరక్షణ కేంద్రాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన జిల్లా స్థాయి సిఫార్సుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ నాలుగు బాలల సంరక్షణ కేంద్రాలకు ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలల భద్రత, ఆరోగ్యం, విద్య, పోషకాహారం, నివాస వసతి వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించాలన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే కేంద్రాలు అన్నీ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.



ప్రైవేట్ బాలల సంరక్షణ కేంద్రాల పర్యవేక్షణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, కేంద్రాలను తరచుగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బాలలపై నిర్లక్ష్యం, సౌకర్యాల లోపం వంటి సమస్యలు ఎక్కడైనా తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బాలల భవిష్యత్తు కోసం అన్ని శాఖలు సమన్వయంతో




బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు.
ఈ సమావేశంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాయిస్ ఫాతిమా, సిపిఒ భారతి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శారద, జిల్లా చైల్డ్ ప్రొహిబిషన్ అధికారి దివాకర్, పోలీస్ శాఖ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి వచ్చి .. ప్రజా సమస్యలపై చర్చించండి

**వచ్చి నిరసన తెలియజేయడం మంచిది కాదు**

**వైసీపీ ఎమ్మెల్యేలకు ఎమ్మెల్యే పల్లె సింధూర హితవు**

**ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**శ్రీ సత్యసాయి ప్రతినిధి, ఫిబ్రవరి 11,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రజల సమస్యలపై ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్న అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై చర్చించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వైసీపీ ఎమ్మెల్యేలకు హితవు పలికారు. విజయవాడ అమరావతిలో జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు బుధవారం సహచర సభ్యులతో కలసి పల్లె సింధూర హాజరయ్యారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రగతి ,అమరావతి రాజధాని, సంక్షేమం ,అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న కార్యక్రమాలు ఈ బడ్జెట్లో గవర్నర్ చేసిన ప్రసంగం ఎంతో అద్భుతంగా ఉందని కొనియాడారు. అసెంబ్లీ లాబీలో రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారితో సహచర మహిళా ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొని నియోజకవర్గ



అభివృద్ధి, ఐటీ, విద్యా రంగాభివృద్ధిపై మంత్రి లోకేష్ బాబు తో చర్చించారు.
ఈసందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యేలు ఈ బడ్జెట్ సమావేశాలకు మొదటి రోజే చుట్టపు చూపుగా అసెంబ్లీకి వచ్చి వెంటనే వెళ్లిపోవడం వీరికి ప్రజల సమస్యల పట్ల ఏ మాత్రం చిత్త శుద్ధి లేదని అర్థం అవుతోందన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ఒక ప్రజా ప్రతినిధిగా ఆ నియోజకర్గ ప్రజల సమస్యల కోసం కాకుండా ఏదో సరదా కోసం అలా వచ్చి వెళ్ళిపోవడం ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులకు ఏ మాత్రం మంచిది కాదన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ సమావేశాలకు రోజు హాజరై నియోజవర్గ ప్రజల సమస్యలపై ప్రభుత్వంతో చర్చిస్తే బాగుంటుందని వైసీపీ అధినేత జగన్ కు మిగతా వైసీపీ ఎమ్మెల్యేలకు సూచించారు. తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ ,గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి ,దివాళా తీసిన రాష్ట్ర అభివృద్ధి పైన, ఈ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి ,సంక్షేమం కార్యక్రమాల అంశాలపైన చర్చించేందుకు వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి కూటమి ప్రభుత్వం తో ధైర్యంగా చర్చించి వారి నిజాయితీనీ చిత్త శుద్ధి నీ నిరూపించుకోవాలని సూచించారు. సరదాగా అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై ఏ మాత్రం చర్చించకుండా కూటమి ప్రభుత్వం పై వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం ఏ మాత్రం మంచిది కాదని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వైసీపీ ఎమ్మెల్యేలకు హితవు పలికారు.

# అరటి ఎగుమతికి తగిన సహకారం అందిస్తాం

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 11,( రిపబ్లిక్ న్యూస్):** రైలు ద్వారా అరటి ఎగుమతిని చేపట్టేందుకు తగిన సహకారం అందిస్తామని, ఎగుమతిదారులు అరటి ఎగుమతి వీలైనంత త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రైల్వే ద్వారా తాడిపత్రి నుండి జెఎన్‌పిటి పోర్టుకు అరటి ఎగుమతులను ప్రారంభించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఉద్యాన శాఖ అధికారులు, అరటి ఎగుమతిదారులు, వాటాదారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

**తాడిపత్రి నుండి జెఎన్‌పిటి పోర్టు వరకు ఎగుమతులు**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రీఫర్ కంటైనర్‌కు రూ.10 వేలు ప్రోత్సాహకాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని, ఇందుకోసం కోటి రూపాయలు ఇన్సెంటివ్లను ప్రభుత్వం అందజేయనుందని, ఎగుమతిదారులు రైలు ద్వారా అరటిపండ్ల రవాణాను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాడిపత్రి నుంచి రైలు ద్వారా అరటిపండ్ల ఎగుమతి చేపట్టేందుకు, అవసరమైన సహకారం అందించేందుకు ఆసక్తిగా ఉన్నారన్నారు. ఇటీవల జరిగిన మంత్రులు, కార్యదర్శుల కాన్ఫరెన్స్ లో అరటి ఎగుమతులు పెంచాలని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ప్రభుత్వం నుంచి అవసరమైన సబ్సిడీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇన్సెంటివ్ విషయమై హార్టికల్చర్ ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. అరటి రైలు ఒకసారి విజయవంతం అయితే దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనం ఉంటుందని, ఎగుమతి దారులు రైలు ద్వారా అరటి పండ్ల ఎగుమతిని వీలైనంత త్వరగా ప్రారంభించాలన్నారు. అరటి నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అన్ని గ్రామాల్లోనూ ఉద్యాన శాఖ ద్వారా రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇరాన్, ఇరాక్, యుఎఇ, ఇతర మధ్యప్రాచ్య దేశాలకు ఎగుమతి చేయడానికి తాడిపత్రి నుండి జెఎన్‌పిటి పోర్టు వరకు అరటి ఎగుమతులకు సంబంధించి అన్ని ఎగుమతిదారులతో సంభాషించారు. రైలు ద్వారా అరటి రవాణాలో పరిష్కరించాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో హార్టికల్చర్ డిడి ఉమాదేవి, అరటి ఎగుమతిదారులు, వాటాదారులు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో దృష్టి సారించాలి

## జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్





**అనంతపురం క్రైమ్, ఫిబ్రవరి 11,( రిపబ్లిక్ న్యూస్ ):** నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లాలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్ లో ఉన్న హత్య,గొడవల కేసులు, హత్య కేసులు, లైంగిక వేధింపులు, హత్యాచారల కేసులు, డెకాయిటీ, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి.ఆర్.పి.సి కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్లు, కోర్టు నుండి తప్పించుక తిరుగుతున్న కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్షించారు.

**లోక్ అదాలత్ ప్రజలు వినియోగించుకునేలా కృషి చేయాలి**

కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్ల వారీగా యూ ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని... దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జ్‌షీట్లు ఏమాత్రం ఆలస్యం లేకుండా ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెలలో జరుగునున్న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు బాగా వినియోగించుకునేలా కృషి చేయాలి. ఇప్పటి నుండే కసరత్తు చేయాలని సూచించారు

**పాత నేరస్థుల స్థితిగతులపై పరిశీలించాలి**

లైంగిక వేధింపులు, హత్యాచారల కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలన్నారు. హత్య, ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని... మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కేసులకు సంబంధించిన అన్ని వివరాలను సిసిటియన్ ఎస్ లో విధిగా నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు. రాత్రిపూట గస్తీ పెంచి, డైనమిక్, బీట్స్, ఆస్తి నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘా పెంచి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకొని ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. రౌడీ షీటర్ల, పాత నేరస్థుల స్థితిగతులపై పరిశీలించాలన్నారు. ఎస్సీ/ఎస్టీ కేసులలో విచారణ తొందరగా పూర్తిచేసి, కోర్ట్ లో చార్జిషీట్ లను నిర్ణిత సమయంలో దాఖలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

**ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు**

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంటిగ్రేటెడ్ రోడ్డు ప్రమాదాల డేటాబేస్ ద్వారా రోడ్డు ప్రమాద డేటాను విశ్లేషించి, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని... మైనర్ డ్రైవింగ్ చేసే వారికి వారి తల్లిండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి అవగాహన తేవాలన్నారు. సైబర్ సురక్ష డిజిటల్ వాహనం ద్వారా సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పేకాట, మట్కా, కోడిపందేలు మరియు చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చెయ్యాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని...తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని పలు సూచనలు చేశారు.

**దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తీ చేయడం**

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలిప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందన్నారు. వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ సాంకేతికతను అందిపుచ్చు కోవడం ద్వారా ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని సూచించారు. నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తీ చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు.

**ఐపీఎస్ లు,సీఐలు,ఎస్సైలు**

ఈ నేర సమీక్ష సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్ , డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవిబాబు, ఏ.శ్రీనివాస్ , మహబూబ్ బాషా, సూర్యనారాయణరెడ్డి, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**43 శైవక్షేత్రాలకు 2,243 స్పెషల్ సర్వీసులు**

**శ్రీశైలం, వేములవాడ, ఏడుపాయల తదితర క్షేత్రాలకు**



హైదరాబాద్, **ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. శివరాత్రి సందర్భంగా వివిధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు రవాణాపరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 2,243 స్పెషల్ బస్సులను నడపాలని నిర్ణయించింది. ఈ నెల 15న మహా శివరాత్రి పండుగ ఉండటంతో.. ఈనెల 14 నుంచి 16 వరకు ఈ ప్రత్యేక బస్సులను నడపనున్నారు. ప్రధానంగా శ్రీశైలానికి 781, వేములవాడకు 416, ఏడుపాయలకు 249, కీసరగుట్టకు 326, వేలాలకు 127, కాళేశ్వరానికి 71 స్పెషల్ సర్వీసులు నడవనున్నాయి. అదేవిధంగా కొమురవెల్లి, అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు 273 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్‌ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, చైర్‌లు, తాగునీటితోపాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను సంస్థ ఏర్పాటు చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం శివరాత్రికి నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో 1.5 టైమ్స్ వరకు టికెట్ ధరలను సవరించింది. రెగ్యులర్ సర్వీస్ టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. ఈ నెల 14 నుంచి 16వ తేది వరకు (మూడు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే సవరణ టికెట్ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఏడుపాయలకు తిరిగే స్పెషల్ బస్సుల్లో 15వ తేదీ నుంచి 17 తేదీ వరకు (మూడు రోజులు) సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేస్తుంది. శివరాత్రి ఆపరేషన్స్‌పై ఉన్నతాధికారులతో సంస్థ వీసీ, ఎండీ శ్రీ వై నాగిరెడ్డి ఇప్పటికే సమిక్ష నిర్వహించారు. శివరాత్రి పండుగకు శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. గత శివరాత్రి కంటే ఈసారి 208 బస్సులను అదనంగా సంస్థ నడుపుతోంది. భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేసింది. మహాశివరాత్రి స్పెషల్ బస్సుల్లో (పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో) రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం.. మహిళలకు యథావిధిగా ఉచిత రవాణా సదుపాయం అమల్లో ఉంటుంది. తమ ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామని, టికెట్ల బుకింగ్ ను లిలిలి.బిణబసబిఞశిబీబ.తిని వెబ్‌సైట్లో బుక్ చేసుకోవచ్చని, మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-234500332లలో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

# అంబటి రాంబాబును వెన్నాడుతున్న కేసులు

## లక్కీడ్రా కేసులో పిటి వారెంట్ జారీ


## బెయిల్ దక్కినా విడుదలలో మరింత ఆలస్యం

**గుంటూరు, ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసుల పరంపర కొనసాగుతోంది.. అంబటిపై మరో పీటీ వారెంట్ జారీ చేయబడింది. సత్తెనపల్లి పోలీసులు నేడు ఆయనను కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ పీటీ వారెంట్ 2023లో సత్తెనపల్లిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల లక్కీ డ్రా లాటరీకి సంబంధించి జారీ చేశారు. పింఛన్ లబ్దిదారులలో 200 మందిని మినహాయించి, ఇతరులకు లక్కీ డ్రా టిక్కెట్లు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయని గాదె వెంకటేశ్వర రావు, జనసేన జిల్లా అధ్యక్షుడు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. గతంలో వైద్యకళాశాలల ప్రైవేటీకరణ విధానంపై ఆందోళన కేసులో అంబటికి బెయిల్ మంజూరు అయినప్పటికీ, ఈ కొత్త పీటీ వారెంట్ ద్వారా ఆయనపై మరింత విచారణ కొనసాగుతుంది. మున్సిపల్ సివిల్ కోర్టు ఈ వారెంట్ జారీ చేసింది. సత్తెనపల్లి పోలీసులు కోర్టు ఆదేశాల మేరకు అంబటిని హాజరుపరచనున్నారు, తద్వారా ఆయన విడుదల మరింత జాప్యం అయ్యే అవకాశం ఉంది. గుంటూరు ప్రిన్సిపల్ సబ్ కోర్టులో సత్తెనపల్లి పోలీసులు పీటీ వారెంట్ వేశారు. సత్తెనపల్లిలో సంక్రాంతి లక్కీ డ్రా పేరుతో అంబటి వసూళ్లకు పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. అంబటి నేతృత్వంలో లక్కీ డ్రా పేరుతో లాటరీ టికెట్ల విక్రయాలు జరిగాయి. సచివాలయ వలంటీర్స్ ద్వారా ఈ టికెట్ల అమ్మకాలు జరిగాయి. 2023లో సంక్రాంతి లక్కీ డ్రా లాటరీ టికెట్లు అమ్మకాలపై సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర రావు సబ్ కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో అంబటి రాంబాబుపై 2023 జనవరి 16న సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఈ లక్కీ డ్రా కేసులో తాజాగా పీటీ వారెంట్ జారీ అయింది. మూడు రోజుల క్రితం కూడా అంబటి రాంబాబుకు సంబంధించిన కేసులో పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. గతేడాది నవంబర్ 12న మెడికల్ కాలేజీల పీపీపీ మోడల్‌ను వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన అంబటి.. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుని వెళ్లారు. ఈ ఘటనపై అప్పట్లోనే పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ విషయంపై కేసు దర్యాప్తు జరుగుతోందని పోలీసులు పీటీ వారెంట్లో ప్రస్తావించారు.

# అసెంబ్లీలో సబ్జక్టుపై అవగాహనతో రావాలి

## ఆవు కథలు చెప్పి తప్పించుకోరాదు

## ప్రతిరోజూ అటెండెన్స్ ఉండాల్సిందే -ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సూచన



అమరావతి, **ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** వ్యక్తిగత కక్షల ప్రస్తావనకు అసెంబ్లీని వేదికగా చేసుకోవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సూచించారు. సమస్యలను చర్చించి సిద్ధంగా ఉండాలన్నారు. సబ్జక్ట్‌పై ప్రిపేర్ రావాలని అన్నారు. ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 నెలలుగా కూటమి నేతల ఐక్యత కొనసాగుతోందని చెప్పారు. కింది స్థాయిలోనూ ఇదే పరిస్థితి ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో 3 పార్టీల నేతలు సమావేశాలు పెట్టుకుంటూ ఐక్యత పెంచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేల పనితీరుపై అసెంబ్లీ సమావేశాల సమయంలో మాట్లాడతా. 40 మందిని వ్యక్తిగతంగా పిలిపించుకుని మాట్లాడతా. ఆవు కథలు చెప్పడం మాని స్జబెక్ట్ ప్రిపేర్ అయి సభకు రావాలి. ఎవరేం మాట్లాడుతున్నారో నేనూ నోట్ చేసుకుంటా అని అన్నారు. అసెంబ్లీ జరుగుతున్నప్పుడు ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రతి ఒక్కరూ ఉండాలి. నేను కూడా రోజూ ఉదయం 11 గంటల నుంచి సెషన్ అయ్యే వరకూ అసెంబ్లీలో ఉంటా. సభలో మాట్లాడేది 5 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీ అని గుర్తుపెట్టుకోవాలని చంద్రబాబు అన్నారు. అక్కడ ఏం మాట్లాడినా వారి కోసమేనని గ్రహించాలి. అనుకున్న విషయాన్ని 3 నుంచి 7 నిమిషాల్లో మాట్లాడాలి. కూటమి ప్రభుత్వంతో ప్రజలకు జరుగుతున్న లబ్దిని ఎప్పటికప్పుడు చెప్పాలి. రూ.లక్ష కోట్లకు పైగా హైవే పనులు, రూ.90వేల కోట్లకు పైగా రైల్వే పనులు జరుగుతున్నాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్ రూ.450 కోట్ల నష్టంలో ఉంది. నష్టాలను అధిగమించి రూ.54 కోట్ల లాభాల్లోకి రావడం శుభపరిణామం. కేంద్ర ప్రాయోజికత కార్యక్రమాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. అన్ని మతాలను గౌరవించాలి.. భక్తుల సెంటిమెంట్‌ను దెబ్బతీయకూడదు. జగన్‌కు మతాలపై గౌరవం లేనందునే వైకాపా హయాంలో రామతీర్థం సహా అనేక ఆలయాలపై దాడులు జరిగాయి. తిరుమల శ్రీవారి లడ్డూతో పాటు ఎక్కడ వీలైతే అక్కడ కల్తీకి పాల్పడ్డారు' అని చంద్రబాబు అన్నారు.

# శ్రీ శైలం ఘటనపై హ్యూమన్ రైట్స్ కు ఫిర్యాదు..

## పోలీసులు లాఠీచార్జు మానవ హక్కుల ఉల్లంఘనే..



**ఏపీ బ్యూరో ఇంచార్జ్, ఫిబ్రవరి 11 - (రిపబ్లిక్ న్యూస్ ) -**

శైలంలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనపై నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ కు ఫిర్యాదు వెళ్లింది. దీక్ష పూర్తి చేసి, ఇరుముడితో శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చిన భక్తులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నంద్యాల సీనియర్ న్యాయవాది ఫణీంద్రనాథ్ ఈ ఫిర్యాదు దాఖలు చేశారు. భక్తులు శాంతియుతంగా దర్శనం కోసం క్యూలైన్లలో నిల్చున్న సమయంలో ఎలాంటి ముందస్తు హెచ్చరిక లేకుండా పోలీసులు లాఠీచార్జ్ చేయడం మానవ హక్కుల ఉల్లంఘనగా ఆయన పేర్కొన్నారు. శ్రీశైలం వంటి పవిత్ర క్షేత్రంలో భక్తులపై బలప్రయోగం చేయడం అత్యంత దురదృష్టకరమని ఫిర్యాదులో తెలిపారు. దీక్షతో నియమ నిష్ఠలతో వచ్చిన స్వాములపై లాఠీలు ప్రయోగించడం వారి గౌరవాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడ్డారని, కొందరు భయాందోళనలకు గురయ్యారని వివరించారు. ఈ ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులు, అలాగే ఆలయ పాలక మండలిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో డిమాండ్ చేశారు. భక్తుల హక్కులను కాపాడేందుకు ఎన్ హెచ్ ఆర్ సి వెంటనే జోక్యం చేసుకుని, స్వతంత్ర విచారణ జరిపించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కూడా ఆయన అభ్యర్థించారు. శ్రీశైలంలో శివ భక్తులపై పోలీసుల లాఠీచార్జ్ ను ఖండించారు. మాజీ సీఎం వైఎస్ జగన్. శ్రీశైలంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైంది. పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని తెలిసినా ఏర్పాట్లు చేయలేదన్నారు. శ్రీశైలంలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనపై నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఎన్ హెచ్ ఆర్ సి కు ఫిర్యాదు వెళ్లింది. దీక్ష పూర్తి చేసి, ఇరుముడితో శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చిన భక్తులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నంద్యాల సీనియర్ న్యాయవాది ఫణీంద్రనాథ్ ఈ ఫిర్యాదు దాఖలు చేశారు. భక్తులు శాంతియుతంగా దర్శనం కోసం క్యూలైన్లలో నిల్చున్న సమయంలో ఎలాంటి ముందస్తు హెచ్చరిక లేకుండా పోలీసులు లాఠీచార్జ్ చేయడం మానవ హక్కుల ఉల్లంఘనగా ఆయన పేర్కొన్నారు..

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# శిథిలావస్థకు చేరిన

## జిల్లా మలేరియా అధికారి కార్యాలయం

- నిమిషాల వ్యవధిలో పలుసార్లు సిబ్బందికి తప్పిన ప్రమాదాలు
- బీటలు వారి ఊడిపోయిన గోడ పెచ్చులు
- వర్షకాలంలో కార్యాలయాల భవనానికి పెనుముప్పు
- ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు వినతులు పెట్టిన స్పందన లేదు -ఐ.హెచ్.ఐ.పి.నోడల్ అధికారి కిరణ్ కుమార్



శిధిలావస్థకు చేరిన జిల్లా మలేరియా అధికారి కార్యాలయాల భవనం



బీటలు వారిన కార్యాలయ బయటి గోడలు

**నంద్యాల, ఫిబ్రవరి 11, (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల కలెక్టర్, జాయింట్ కలెక్టర్ బంగ్లాకు మధ్యలో ఉన్న జిల్లా మలేరియా అధికారి కార్యాలయం శిథిలావస్థకు చేరింది. సిబ్బంది కంప్యూటర్ల ముందు కుర్చోని పని చేస్తున్న సమయంలో భవనం పెచ్చులు ఊడి పలుసార్లు ప్రమాదాలు తప్పయని అధికారులు, సిబ్బంది వాపోతున్నారు. భవనంలోని గోడలు పగుళ్లు ఏర్పాడయని కంప్యూటర్ ముందు కుర్చోని ప్రశాంతంగా పని చేయడానికి కుడా కష్టంగా ఉందని ఎప్పుడు పెచ్చులు ఊడిపోతాయో, గోడలు పడిపోతాయో అని గుండెల్లో దడతో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు.

**బీటలు వారి ఊడిపోయిన గోడ పెచ్చులు**

జిల్లా మలేరియా అధికారి కార్యాలయాల భవనం ప్రతి గోడ బీటలు వారిపోయ్యాయి. స్లాబ్ కుడా పూర్తిగా బీటలు వారి పెచ్చులు ఊడుతున్నాయి. ఏ సమయంలో ఎక్కడ పెచ్చులు ఊడి పడిపోతాయో అన్నట్లుగా కార్యాలయాల భవనం పరిస్థితి ఉంది.

**వర్షకాలంలో కార్యాలయాల భవనానికి పెనుముప్పు**

వర్షకాలంలో ఈ కార్యాలయాల భవనంలో విధులు నిర్వహించడం కష్టమే. ఈ సీతాకాల సమయంలో ఎక్కడపడితే అక్కడ భవనం బీటలు వారి పెచ్చులు ఊడి అధికారులు, సిబ్బంది ఎన్నో సార్లు పెనుముప్పు ఉండి గట్టేక్కారు. ఈ సారి వర్షకాలంలో కార్యాలయాల భవనం శిధిలమవుతుందేమో అనే భయందోళనలో సిబ్బంది ఉన్నారు. భవనంలో ఎప్పుడు కూలీపోతుందో అని భయంతో నిర్వహించాల్సి విధులు కుడా సక్రమంగా నిర్వహిస్తామో లేదో అని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





విధులు నిర్వహిస్తుండగా ఊడిపడిన స్లాబ్ పెచ్చులు

**ఉన్నతాధికారులకు వినతులు పెట్టిన స్పందన లేదు**
**-ఐ.హెచ్.ఐ.పి.నోడల్ అధికారి కిరణ్ కుమార్**



జిల్లా మలేరియా అధికారి కార్యాలయాల భవనం శిధిలావస్థకు చేరిందని పలుసార్లు అధికారులకు వినతులు అందించిన ఏ స్పందన లేదు. బీటలు వారిన గోడలు, పెచ్చులు ఊడిపోతున్న స్లాబ్ కార్యాలయాల భవనంలో ఎక్కడా ఏది శిధిలామవుతుందో అని భయంతో విధులు నిర్వహించాల్సి వస్తుంది. వచ్చే వర్షకాలంలోపు అయిన కార్యాలయ భవనాన్ని మార్చాలని ఉన్నాతాధికారులను విజ్ఞప్తి చేసుకుంటున్నాను.

## బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా నంద్యాల జిల్లా ఇంచార్జిగా శ్రీరాములు యాదవ్



**నంద్యాల ఫిబ్రవరి 11( రిపబ్లిక్ న్యూస్) :**
భారతీయ జనతా పార్టీ ఓబీసీమోర్చా నంద్యాల జిల్లా ఇంచార్జి గా టి. శ్రీరాములు యాదవ్ రాష్ట్ర పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర పార్టీ నాయకత్వం నియామకం ఉత్తర్వులను శ్రీరాములు యాదవ్ అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను, మానవతా విలువలను, మానవతాభివృద్ధి కోసమే భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని, అందులో భాగంగా ఓబీసీల అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ పెద్దపీట వేస్తున్న తరుణంలో తనకు ఈ బాధ్యతలు అప్పజెప్పడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. పదవులు ఇవ్వడం అంటే అది ఒక అలంకరణ ప్రాయంకాదు, బాధ్యత అని ఆయన తెలియజేశారు. సామాన్యులు రాజకీయంగా ఎదగడం ఒక్క బీజేపీ పార్టీలోనే సాధ్యపడుతుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత దేశంలో ఉన్నటువంటి చివరి పేదవాడి వరకు సంక్షేమ పథకాలు ఫలితాల అందే దిశగా ఉద్యమిస్తుందని శ్రీరాముడు యాదవ్ తెలిపారు. నాకు ఈ బాధ్యతలు ఇచ్చినటువంటి పార్టీ పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియకు ఓటర్లు సహకరించాలి

**ఎస్ఐఆర్ పురోగతిపై బిఎల్వోలతో టెలికాన్ఫరెన్స్ ఆర్వో & కమిషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 11)**
భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు ఓటర్లు సంపూర్ణ సహకారం అందించాలని ఎలక్టోరల్ రిటర్నింగ్ అధికారి & నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ కోరారు. ఎస్ఐఆర్ పురోగతిపై నియోజకవర్గ బిఎల్వోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ప్రీ-ఇంటెన్సివ్ రివిజన్ సర్వే పురోగతిని సమీక్షించారు. దిగువన ఉన్న పోలింగ్ కేంద్రాల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు మైక్ ప్రకటనలు, బ్యానర్ల ద్వారా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావాలని స్పష్టం చేశారు. డూప్లికేట్ నమోదులు, మరణించిన వారి పేర్లు, అనర్హుల వివరాల తొలగింపులో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణలో ఖచ్చితత్వం అత్యంత కీలకమని పేర్కొన్నారు. బిఎల్వోలు ఇంటింటికీ వెళ్లి వివరాలను ధృవీకరిస్తూ పారదర్శకంగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న యువత వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. బిఎల్వోలు ఇంటికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, చిరునామా ధృవీకరణ పత్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.
వివరాల్లో పొరపాట్లు ఉంటే సంబంధిత బిఎల్వోలను సంప్రదించి సరిచేయించుకోవాలని తెలిపారు. ఖచ్చితమైన ఓటరు జాబితా న్యాయమైన ఎన్నికలకు పునాదిగా నిలుస్తుందని అన్నారు. సందేహాల నివృత్తి కోసం టోల్ ఫ్రీ నంబర్ 1950 కు కాల్ చేయవచ్చని లేదా voters.eci.gov.in / nvsp.in వెబ్‌సైట్లను సందర్శించవచ్చని సూచించారు.

## శ్రీశైలానికి వచ్చే భక్తులకు మెరుగైన ఏర్పాట్లు

**దర్శనానికి వచ్చే భక్తులు సంయమనం పాటించాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా**



**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 11( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శ్రీశైల బ్రహ్మోత్సవాల సందర్భంగా క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం శ్రీశైలం కమాండ్ కంట్రోల్ రూంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం సమన్వయంతో దేవాదాయ, అటవీ, పోలీసు, రెవెన్యూ తదితర శాఖలు సమగ్ర చర్యలు చేపట్టాయని తెలిపారు. ఈ ఏడాది కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. నిన్న ఒక్కరోజే స్వామి, అమ్మవార్లను సుమారు 71 వేల మంది భక్తులు దర్శించుకున్నారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం స్పర్శ దర్శనం, అలంకార దర్శనం కోసం వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పర్శ దర్శనానికి కొంత సమయం ఎక్కువగా, అలంకార దర్శనం తక్కువ సమయంలో పూర్తవుతుందని చెప్పారు. అధిక రద్దీ కారణంగా దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టే అవకాశం ఉన్నందున భక్తులు సహనంతో వ్యవహరించాలని సూచించారు. శ్రీశైలం క్షేత్రానికి వచ్చే ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక భావనతో దర్శనానికి వస్తారని, అదే భక్తి భావాన్ని దర్శనం పూర్తయ్యే వరకు కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే క్షేత్ర పరిశుభ్రతను కాపాడేందుకు భక్తులు ఉపయోగించిన ఆహార పదార్థాల అవశేషాలు, ప్లాస్టిక్ వస్తువులను తప్పనిసరిగా డస్ట్‌బిన్స్‌లో వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల సహకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రవాణా సౌకర్యం కోసం అదనంగా 460 బస్సులు నడుపుతున్నట్లువెల్లడించారు. జిల్లాలోని ఇతర శైవ క్షేత్రాల్లో కూడా ఇదే తరహా ఏర్పాట్లు చేపట్టామని, మహానంది క్షేత్రంలో శివరాత్రి సందర్భంగా సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

## జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలలో పతకాలు సాధించిన నంద్యాల జిల్లా క్రీడాకారులు

- . సబ్ జూనియర్, కబ్ విభాగాలలో 7 స్వర్ణ,3 రజత, 5 కాంస్య పతకాలు
- . విజేతలను అభినందించిన డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్ రావు
- . బాక్సింగ్ కోచ్ లు ఫయాజ్, చంద్ర ,ప్రసాద్ ల శిక్షణలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు




**నంద్యాల ఫిబ్రవరి 10(రిపబ్లిక్ న్యూస్) :**
సికింద్రాబాద్ బొల్లారం ఫుట్ బాల్ గ్రౌండ్ లో తెలంగాణ బాక్సింగ్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఓపెన్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో నంద్యాల జిల్లా క్రీడాకారులు పాల్గొని 15 పతకాలు సాధించారు. వీరు అవుకు మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన విద్యార్థులు. కబ్, సబ్ జూనియర్ విభాగాలలో వివిధ వెయిట్ కేటగిరీలలో జయశ్రీ ,యశ్వంత్ నాయక్, చంద్రకాంత్ ఆచారి, నంద సాత్విక్ రెడ్డి, దీపిక, లక్ష్మీ షర్మిల ,జ్ఞాన ప్రసన్న స్వర్ణ పతకాలు సాధించగా, తపస్వి భాయ్ ,సుశాంత్ ,పూజిత రజత పతకాలు, వైష్ణవి, మణి చరణ్, ధీరజ్ ,లక్ష్మణ్, హరిప్రియ లు కాంస్య పతకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి, రాష్ట్ర సంఘం కార్యవర్గ సభ్యుడు ఫయాజ్ ఆధ్వర్యంలో మధుమణి సమావేశ భవనంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ జి. రవికృష్ణ, కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అతిథులుగా పాల్గొని విజేతలను,కోచ్ లు ఫయాజ్, చంద్ర, ప్రసాద్,మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ లను శాలువ లతో సత్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులకు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో బాక్సింగ్ క్రీడ అభివృద్ధి కోసం సహకరిస్తామని, క్రీడలలో రాష్ట్ర ,జాతీయ స్థాయిలో రాణించిన నంద్యాల జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించి సహకారం అందజేస్తామన్నారు. డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో పాల్గొనడం చాలా అవసరమని,తద్వారా మానసిక వికాసం,శారీరక దారుఢ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, విద్యార్థులను క్రీడలలో, కళలలో ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యాలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఫయాజ్, కోచ్ లు చంద్ర, ప్రసాద్, మదర్ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆర్బీఐ ఆర్థిక సాక్షరత వారోత్సవాల సందర్భంగా నంద్యాలలో ఆర్థిక సాక్షరత శిబిరం

**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక సాక్షరత వారోత్సవాల సందర్భంగా నేడు నంద్యాల పట్టణంలోని రామకృష్ణ పీజీ కళాశాల ఆడిటోరియంలో ఆర్థిక సాక్షరత శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామకృష్ణ డిగ్రీ కళాశాలల చైర్మన్ శ్రీ రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్ డి ఎం) నంద్యాల ఎం. రవీందర్ కుమార్, ఆర్‌సెటీ (ఆర్ఎస్ఈఎస్టి) డైరెక్టర్ నంద్యాల, యూనియన్ బ్యాంక్




ఆఫ్ ఇండియా ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ నోడల్ అధికారి, వివిధ బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు, కళాశాల సిబ్బంది, సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ (సి ఎఫ్ ఎల్) సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 160 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొని ఆర్థిక అవగాహనపై విలువైన సమాచారాన్నిపొందారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆర్థిక సాక్షరతపై అవగాహన కల్పిస్తూ క్విజ్ పోటీ నిర్వహించారు. విజేతలకు శ్రీ రామకృష్ణ గారి చేతుల మీదుగా మెమెంటోలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పొదుపు, బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీలు మరియు ఆర్థిక ప్రణాళికపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com